# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 07-092-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 355 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## తొలి వన్డే: టాస్ ఓడిన టీమిండియా

టీమిండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ లో భాగంగా నేడు నాగ్ పూర్ లో తొలి మ్యాచ్ జరుగుతోంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. 8 ఓవర్లు ముగిసేసరికి ఇంగ్లండ్ స్కోరు వికెట్ నష్టపోకుండా 71 పరుగులు. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ 40, బెన్ డకెట్ 30 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఈ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ ఆడడంలేదు. కోహ్లీ మోకాలి నొప్పితో బాధపడుతున్నాడని కెప్టెన్

## చంద్రబాబుకు సీపీఐ రామకృష్ణ లేఖ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ రాశారు. 2024-25 ఏడాదికి కేంద్ర ప్రభుత్వం ఏపీకి ఇచ్చిన నిధులకు సంబంధించి శ్వేతపత్రం విడుదల చేయాలని లేఖలో ఆయన కోరారు. రాష్ట్రానికి రావాల్సిన రూ. 3,324 కోట్లు తగ్గిన మాట నిజమా? కాదా? అని ఆయన ప్రశ్నించారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది నిధుల రాక తగ్గిందని అన్నారు.



## సబ్ కా సాథ్..
# సభకా వికాస్

**కాంగ్రెస్ నుంచి ఆశించడం తప్పే**

- రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా ఉంది
- మనందరికీ ముందుకు సాగే మార్గాన్ని చూపించింది
- “పేద ప్రజల అభ్యున్నతి కోసమే మా కార్యక్రమాలు
- సబ్ కా ప్రాథ్ సబ్ కా వికాస్ నినాదంతో ముందుకెళ్తున్నాం
- ఆ పార్టీ మొత్తం ఒక కుటుంబానికే అంకితమైంది
- ప్రధాని నరేంద్ర మోదీ

2

# సి కత్తిగూడెం ర్యాంప్ సంగతి ఏంటి?

4

- నిలిచిపోనుందా? మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపిల అండదండలతో ముందుకు నడుస్తోందా?
- ఇప్పటివరకు జరిగిన అక్రమాలపై ఏం చర్యలు తీసుకుంటారు?
- నిబంధనలు అతిక్రమించి తవ్విన తవ్వకాల మాట ఏంటి?






# విజయమే లక్ష్యంగా

## నాయకులు సమన్వయంతో సాగాలి

- నాయకులు పార్టీ నిర్ణయాలను వ్యతిరేకిస్తే కఠినంగా వ్యవహరించాలి
- కులగణనపై విపక్షాలు అపోహలు సృష్టించే విధంగా ప్రచారం చేస్తున్నాయి

2

- ముగిసిన సీఎల్పీ సమావేశం..స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ
- సీనియర్ నేతలు, కొత్త నేతలు సమన్వయంతో పనిచేయాలన్న సీఎం
- స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ కులగణన, కేంద్ర బడ్జెట్, పార్టీ గీత దాటుతున్న నేతలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిభ్రవరి06,(నిజం చెపుతాం) హైదరాబాదులో నేడు తెలంగాణ కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సీఎల్పీ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ కులగణన, కేంద్ర బడ్జెట్, పార్టీ గీత దాటుతున్న నేతలు... తదితర అంశాలపై సీఎల్పీలో చర్చించారు.

## కేసీఆర్ ఆదేశాలతో
# కేంద్ర మంత్రిని కలిశాం

- ఢిల్లీ పర్యటనలో ఉన్న కేటీఆర్
- యూజీసీ నిబంధనలను మార్చడంపై అభ్యంతరాలను ధర్మేంద్ర ప్రధాన్ కు తెలియజేశామని వెల్లడి
- రాష్ట్ర ప్రజలు ఉప ఎన్నికలు కోరుకుంటున్నారని వ్యాఖ్య

2



## సెంటర్లో కూడా కెమెరాలు
# ఏర్పాటు చేస్తాం




- తెలంగాణలో ప్రారంభమైన ఇంటర్ ఎగ్జామ్స్ హడావుడి
- ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరుగుతున్న సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు

2

## తెలంగాణ కుంభమేళా మిని
# మేడారం జాతరకు వేళాయె..

- ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర
- తెలంగాణ కుంభమేళా అయిన మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతర
- ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఈ నెల 12 నుంచి మినీ మేడారం జాతర

2

**- ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర జరగనుంది**

ములుగు, ఫిభ్రవరి06,(నిజం చెపుతాం) ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళా అయిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతరకు సమయం ఆసన్నమైంది. మహాజాతర ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతర జరుగుతున్న సంగతి తెలిసిందే.





## మూడు పూలు ఆరు కాయలుగా
# మట్టి మాఫియా

**సాంబయగూడెం గ్రామంకు పొంచి ఉన్న ప్రమాదం**

- గ్రావెల్ పై గుణపాలు దించుతున్న మట్టి బకాసురులు
- బడా కాంట్రాక్టర్ల చేతిలో కరుగుతున్న గుట్టలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పినపాక నియోజకవర్గం పూర్తి ఏజెన్సీ ప్రాంతమని విదితమే మణుగూరు పరిసర ప్రాంతాలను చిన్నచిన్నగా ఇండస్ట్రియల్ ఏరియాగా మారుతున్న ప్రాంతం. అది ఆసరాగా చేసుకున్న కొంతమంది బడా కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకునే విషయంలో ఆరి తేరారు. మణుగూరు కి కుతవేటు దూరంలో సాంబయగూడెం గ్రామం పేరంటాల చెరువు ఆనుకుని ఉన్న గుట్టలు కరిగిపోయాయి. ప్రకృతి సంపదకు ఆనవాళ్లు గుట్టలు. ప్రకృతి రమణీయతకు అద్దంపట్టేలా పచ్చందాలను తన ఒడిలో బంధించుకుని ఆహ్లాదం పంచేవి గుట్టలు. వందల ఏళ్ల నుంచీ చరిత్రకు సజీవ సాక్ష్యంగా ఉంటూ స్థానికతకు నిలువుటద్దంలా నిలుస్తున్న గుట్టలు క్రమంగా కరిగిపోతున్నాయి.

4

## ముగిసిన ఏపీ మంత్రివర్గ
# సమావేశం


**ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళా పారిశ్రామికవేత్తలకు అండగా నిలిచే పాలసీకి ఆమోదం**



ఫిభ్రవరి06,(నిజం చెపుతాం) సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. పలు నిర్ణయాలకు ఈ క్యాబినెట్ సమావేశంలో ఆమోదం లభించింది. ఎంఎస్ఎంఈ పాలసీలో మార్పులకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళా పారిశ్రామికవేత్తలకుచేయూతనందించేలా ఈ పాలసీలో మార్పులు చేశారు. పారిశ్రామికవేత్తలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు నిర్ణయించారు. విద్యుత్ సహా పలు విభాగాల్లో పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ఇవ్వనున్నారు. ఏపీ నాలెడ్జ్ సొసైటీ కెపాసిటీ బిల్డింగ్-2025కి మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. అదే సమయంలో, సుమారు రూ.45 వేల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ సమ్మతి తెలిపినట్టు తెలుస్తోంది.

# మండుతున్న ఎండలు

**ఫిబ్రవరిలోనే 35 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు**



అమరావతి ఫిభ్రవరి06,(నిజం చెపుతాం): ఏపీలో ఫిబ్రవరి నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు పైగా నమోదవుతుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గురువారం కర్నూలు జిల్లా సి. బెలగళ్, సత్యసాయి జిల్లా కొత్త చెరువు, నంద్యాల, కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్, ప్రకాశం జిల్లా కనిగిలో 35.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# కుటుంబ కలహాలతో ఏఆర్ ఎస్ఐ ఆత్మహత్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఫిబ్రవరి 6 (నిజం చెపుతాం) భద్రాది కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారంలో ఏఆర్ ఎస్పైగా విధులు నిర్వహిస్తున్న నర్సయ్య గురువారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా లో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. నరసయ్య భార్య సునీత ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తుంది. భార్యాభర్తల మధ్య నెలకొన్న గొడవల వల్లనే నర్సయ్య ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. భార్య సునీత పై చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు డిమాండ్ చేస్తున్నారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## 18 వైద్య కళాశాలలకు
# యూజీసీ షోకాజ్ నోటీసులు..

**జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి 4 కాలేజీలు**

- ర్యాగింగ్ నిరోధక చర్యలు పాటించని వైద్య కళాశాలల పై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సీరియస్
- దేశ వ్యాప్తంగా 18 వైద్య కళాశాలలకు షోకాజ్ నోటీసులు జారీ
- ఈ జాబితాలో ఏపీ, బిహార్,ఢిల్లీ, తమిళనాడు, అస్సాం, పుదుచ్చేరి, మధ్యప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్




2

## సీనియర్ నేతలు, కొత్త నేతలు సమన్వయంతో పనిచేయాలన్న సీఎం

**మొదటిపేజీ తరువాయి..**

నాయకులు పార్టీ నిర్ణయాలను వ్యతిరేకిస్తే కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. పార్టీ విధానాలపై అనుమానాలు ఉంటే, పార్టీలో అంతర్గతంగా చర్చించాలే తప్ప బహిరంగ వ్యాఖ్యలు చేయరాదని అగ్రనేతలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు స్పష్టం చేశారు. ఇక, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చిస్తూ... విజయమే లక్ష్యంగా సీనియర్ నేతలు, కొత్త నేతలు సమన్వయంతో సాగాలని పిలుపునిచ్చారు. పాత, కొత్త నేతలు ఒకే మాటపై సాగితేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపును సొంతం చేసుకోగలమని అభిప్రాయపడ్డారు. కులగణనపై విపక్షాలు అపోహలు సృష్టించే విధంగా ప్రచారం చేస్తున్నాయని, దీనిపై ప్రతి కాంగ్రెస్ ఎమ్మెల్యే నియోజకవర్గ స్థాయిలో దీటుగా బదులివ్వాలని స్పష్టం చేశారు.సీఎల్పీ భేటీ ముగిసిన అనంతరం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సభలకు కాంగ్రెస్ హైకమాండ్ నేతలను ఆహ్వానించేందుకు ఢిల్లీ వెళుతున్నామని తెలిపారు. ఇక, ఎమ్మెల్యేలు విందు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడంలో తప్పేమీ లేదని అన్నారు.

## 8 వైద్య కళాశాలలకు యూజీసీ షోకాజ్ నోటీసులు..

**మొదటిపేజీ తరువాయి..**

దిల్లీ: ర్యాగింగ్ నిరోధక చర్యలు పాటించని వైద్య కళాశాలల పై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సీరియస్ అయింది. ఈ మేరకు దేశ వ్యాప్తంగా 18 వైద్య కళాశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.ఈ జాబితాలో ఏపీ, బిహార్ నుంచి మూడు చొప్పున కాలేజీలు ఉండగా. దిల్లీ, తమిళనాడు, అస్సాం, పుదుచ్చేరి నుంచి రెండేసి, మధ్యప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్ నుంచి ఒక్కో కాలేజీ చొప్పున ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఈ జాబితాలో ఏపీ నుంచి ఆంధ్రా మెడికల్ కాలేజ్ (విశాఖ), గుంటూరు మెడికల్ కాలేజ్, కర్నూలు మెడికల్ కాలేజ్ ఉండగా.. తెలంగాణ నుంచి ఉస్మానియా మెడికల్ కాలేజ్ ఉండటం గమనార్హం.ఐఐటీ మద్రాస్ గోల్డెన్ ఛాన్స్ ఆ విద్యార్థులకు 'సమ్మర్ ఫెలోషిప్ ప్రోగ్రామ్'కాలేజీల్లో ర్యాంగింగ్ భూతాన్ని కట్టడి చేసేందుకు యాంటీ ర్యాగింగ్ రెగ్యులేషన్స్-2009 నిర్దేశించిన తప్పనిసరి అంశాలను ఈ కళాశాలలు పాటించలేదని యూజీసీ కార్యదర్శి మనీష్ జోషి తెలిపారు. మరీ ముఖ్యంగా ఈ నిబంధనల ప్రకారం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి యాంటీ ర్యాగింగ్ డిక్లరేషను పొందడంలో విఫలమైనట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నోటీసు అందిన తేదీ నుంచి ఏడు రోజుల్లోగా సరైన కారణాలను, లోపాల్ని సరిదిద్దేందుకు తీసుకొనే చర్యల్ని వివరిస్తూ లిఖితపూర్వక వివరణ పంపాలని ఆదేశించినట్లు తెలిపారు. నిర్దేశిత గడువు లోగా సంతృప్తికరమైన వివరణ ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ఇంటర్ బోర్డు

**మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణలో ఇంటర్ పరీక్షల హడావుడి ప్రారంభమయింది. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఎగ్జామ్ సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రాక్టికల్స్ జరుగుతున్న సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. 417 కాలేజీల్లో అద్దెకు సీసీ కెమెరాలు తీసుకున్నారు. కొన్ని కార్పొరేట్ కాలేజీల్లో ఇప్పటికే కెమెరాలు ఉన్నాయి. సీసీ కెమెరాల ఏర్పాటును వ్యతిరేకిస్తున్న కాలేజీలకు పరీక్ష కేంద్రాలు ఇవ్వడం లేదు. 90 శాతం సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఎగ్జామ్ సెంటర్లను కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. థియరీ ఎగ్జామ్స్ లో కూడా సీసీ కెమెరాలు ఉంటాయని తెలిపారు. థియరీ ఎగ్జామ్స్ సమయంలో పేపర్ ఓపెన్ చేసే రూమ్ లో, సెంటర్ ఎంట్రన్స్ లో, కారిడార్ లో, గ్రౌండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

## కేసీఆర్ ఆదేశాలతో కేంద్ర మంత్రిని కలిశాం: కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి..**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఢిల్లీలో ఆయన పలువురు నేతలను కలిశారు. ఈ సందర్భంగా ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిశామని... యూజీసీ నిబంధనలను మార్చడంపై తమ అభ్యంతరాలను తెలియజేస్తూ వినతి పత్రాన్ని అందజేశామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించేలా కొన్ని నిబంధనలు ఉన్నాయని అన్నారు. గవర్నర్లకు అధికారాలు కట్టబెడుతూ రాష్ట్రాల పరిధిలో ఉన్న యూనివర్సిటీల్లోని నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. తమ అభిప్రాయాలను యూజీసీకి కూడా తెలిపామని చెప్పారు.రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయించిన నేతలకు సుప్రీంకోర్టు ఆదేశాలతో నోటీసులు జారీ అయ్యాయని... వారిపై అనర్హత వేటు పడాల్సిందేనని అన్నారు. సాయంత్రం ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు బయల్దేరుతామని తెలిపారు.

## ఉప్పల లింగస్వామి జన్మదినం సందర్భంగా ఘనంగా సన్మానించిన మైనార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి6,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి జన్మదిన సందర్భంగా మైనార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలోమునుగోడునియోజకవర్గంమైనార్టీనాయకులుర హీంషరీఫ్,ముస్తఫాఖాన్,ఇమ్రాన్,అర్షద్,వాజిత్,ఫరాజ్,ఇ ర్ఫాన్,తదితరులు,పాల్గొన్నారు.

## సబ్ కా సాథ్.. సభకా వికాస్' అనే భావనను కాంగ్రెస్ నుంచి ఆశించడం తప్పే..

**మొదటిపేజీ తరువాయి..**

దిల్లీ: 'సబ్ కా సాథ్.. సభకా వికాస్' అనే భావనను కాంగ్రెస్ నుంచి ఆశించడం తప్పిదమే అవుతుందని ప్రధాని మోదీ – విమర్శించారు.రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా ఉందని కొనియాడారు. అది మనందరికీ ముందుకు సాగే మార్గాన్ని చూపించిందని పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలి'పే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ రాజ్యసభ )లో ప్రసంగించారు."పేద ప్రజల అభ్యున్నతి కోసమే మా కార్యక్రమాలు ఉంటాయి. పదేళు ్లగా సుపరిపాలన అందిస్తున్నాం సబ్ కా ప్రాథ్ సబ్ కా వికాస్ నినాదంతో ముందుకెళ్తున్నాం దీనిని కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవం%) నుంచి ఆశించడం పెద్ద తప్పిదమే అవుతుంది. అది వారి ఆలోచన పరిధిని దాటి ఉంటుంది. ఆ పార్టీ మొత్తం ఒక కుటుంబానికే అంకితమైంది. నేషన్ ఫస్ట్ అనేది మా విధానం దేశానికి ఎదురయ్యే సమస్యలను తెలివిగా పరిష్కరించాలి. విద్యారంగం అభివృద్ధి దిశగానే మా ప్రభుత్వ పథకాలన్నీ ఉంటాయి" అని వెల్లడించారు.భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలో రాజ్యాంగ విలువలను తుడిచి పెడుతోందని విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. వాటికి ప్రధాని కౌంటర్ ఇచ్చారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ ను కాంగ్రెస్ ద్వేషించిందన్నారు. ఆయనకు భారతరత్న ఇచ్చేందుకు నిరాకరించిందన్నారు. కానీ ఇప్పుడు వారు బలవంతంగా జైభీమ్ అని పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. "నెహ్రూజీ ప్రధానిగా ఉన్న సమయంలో ముంబయిలో కార్మికులు నిరసనలు చేపట్టారు. అక్కడ ఒక ప్రముఖ కవి మజ్రూహ్ సుల్తాన్పురి ఒక కవిత చదివారు. తర్వాత ఆయన్ను జైల్లో పెట్టారు. ఇక కార్మికుల ఆందోళలో పాల్గొనందుకు ప్రముఖ నటుడు బలరాజ్ సాహ్నీని కూడా జైలుకు పంపారు. ప్రముఖ గాయని లతా మంగేష్కర్ సోదరుడు హృదయనాథ్ మంగేష్కర్ వీర్ సావర్కర్పై ఒక కవిత రచించారు. దానిని



ఆకాశవాణిలో పాడి వినిపించాలనుకున్నారు. కానీ ఆయన జీవితకాలం ఆకాశవాణిలో పాడకుండా నిషేధం విధించారు" అని కాంగ్రెస్పై ధ్వజమెత్తారు సమాజంలో కులం అనే క్షేషాన్ని నింపే ప్రయత్నాలు జరుగుతున్నాయని హెచ్చరించారు.

## తెలంగాణ కుంభమేళా మిని మేడారం జాతరకు వేళాయే..

**మొదటిపేజీ తరువాయి..**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఈ నెల 12 నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర జరగనుంది. బుధవారం మినీ మేడారం జాతరకు అంకురార్పణ జరిగింది. అంటే జాతర ప్రారంభానికి సరిగ్గా వారం రోజుల ముందు గుడి మెలిగె, మండ మెలిగి పండుగను నిర్వహిస్తుంటారు. ఈ నెల 12న జాతర ప్రారంభం కానుండటంతో పూజారులు బుధవారం గుడి మెలిగి పండుగకు శ్రీకారం చుట్టారు.బుధవారం మేడారంలో గల సమక్క ఆలయంలో సిద్దబోయిన వంశస్థులు, కన్నెపల్లలోని సారలమ్మ ఆలయంలో కాక వంశీయులు గుడి మెలిగి పండుగను నిర్వహించారు. ఈ గుడి మెలిగె పండుగలో భాగంగా పూజారులు గుడిని శుద్ధి చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి డోలు వాయిద్యాలతో అటవీప్రాంతంలోకి వెళ్లి " గుట్టగడ్డిని తీసుకువచ్చారు. గడ్డికి పసుపు, కుంకుమలతో పూజలు చేసిన అనంతరం పూజామందిరాన్ని అలంకరించారు. ఈ మండమెలిగి గుడి మెలిగె పండుగతో మినీ మేడారం జాతర ప్రారంభమైనట్లేనని పూజారులు వెల్లడించారు. ఇప్పటి నుంచి మినీ జాతర ముగిసే వరకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పూజలతో పాటు రాత్రివేళ్లల్లో డోలీలతో కొలుపును నిర్వహిస్తారు.అదే విధంగా కొండాయిలో గోవిందరాజులు, నాగులమ్మ జాతరను పురస్కరించుకుని మండమెలిగె పండుగను నిర్వహించారు. అలాగే పూనుగొండ్లలోని పగిడిద్దరాజు ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారంలోని మినీ మేడారం జాతరకు రూ.32 కోట్లతో ఏర్పాట్లు చేస్తోంది. నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతరకు దాదాపు 20 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులను కూడా మోహరించనున్నారు. మినీ మేడారం జాతరకు వచ్చే భక్తుల కోసం మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం, టాయిలెట్లు, రవాణా, భద్రతా ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తోంది. భక్తుల రాకతో మినీ మేడారం జాతర జరిగేప పరిసరాలు కిటకిటలాడుతుంటాయి గద్దెల ముందు భక్తులు పొర్లు దండాలు పెట్టి బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.

## బిజెపి రాష్ట్రాలలో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పును అమలు చేయాలి...

**- యు.పీ.పీ ఎస్సీ తో పాటు ఐఏఎస్, ఐపీఎస్ లలో ఎస్ సి వర్గీకరణ ఆధారంగా పోస్టులు భర్తీ చేయాలి.**

**- ఎన్ఎస్ఎఫ్ డిసి మంజూరు చేస్తున్న రుణాలలో వర్గీకరణ ఆధారంగా రుణాలను మంజూరు చేయాలి**

**- మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారము ప్రభుత్వంలో పదవుల కేటాయించాలి.**

**- పులిగిల్ల బాలయ్య తెలంగాణ రాష్ట్ర చైర్మన్,ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06(నిజం చెపుతాం)ఐదు సంవత్సరాల క్రితం భారతదేశాన్ని నిర్మించడంలో మాదిగ జాతి ఎంతో కృషి చేసిందని,అయితే విదేశాల నుండి భారతదేశానికి వలస వచ్చిన బ్రాహ్మణ జాతి అంటరానితనం పేరుతో మోసం చేయడమే గాక సింధు నాగరికత కోల్పోయిన కుట్రలు పన్నారని ఆయన ఆరోపించారు. భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ కల్పించడం హక్కుల ప్రకారం సుప్రీం తీర్పుతో సామాజిక స్పృహతో ముందుకు సాగిపోతున్నామని అన్నారు.ఈ నేపథ్యంలో ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ పై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇటీవల చారిత్రాత్మక తీర్పు మేరకు ముందుగా బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేసే విధంగా భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ఆదేశించాలని, అదేవిధంగా పార్లమెంట్లో బిల్లు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పులిగిల్ల బాలయ్య తెలంగాణ రాష్ట్ర చైర్మన్, ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ...సుప్రీంకోర్టు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడమే గాక అసెంబ్లీలో బిల్లు మంజూరు చేయించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన కొని యాడారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చారిత్రాత్మక సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సి ఏబిసిడి వర్గీకరణను ముందుగా బిజెపి పాలిత రాష్ట్రాలతో పాటు, కేంద్ర పాలిత రాష్ట్రాలలో అమలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వంతో కోరారు. అంతేగాక కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించబడుతున్న యూపీపీఎస్సీలో జరిగే నియామకాలలో వర్గీకరణ ఆధారంగా నియామకాలు జరగాలని ఆయన కేంద్ర ప్రభుత్వంతో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సర్వీస్ లలో



ఎస్సీ వర్గీకరణ చేస్తూ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేగాక మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారము రాజకీయ పదవులలో పదవులు కేటాయించాలని ఆయన అధిష్టానంతో కోరారు. మాదిగలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న పారిశ్రామిక రుణాలలో ప్రాముఖ్యత క్రమంలో మాదిగలకు మంజూరు చేయాలని,అదేవిధంగా విద్య ఉపాధి రంగాలలో కాకుండా,వ్యాపార, పారిశ్రామిక రంగాలలో ప్రోత్సహిస్తూ,ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించాలని పులిగిల్ల బాలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విజ్ఞప్తి చేస్తున్నారు. మాదిగ జాతి లక్ష్యాలను సాధించుకోవడానికి తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలలో కమిటీలను ఏర్పాటు చేయడమే గాక, తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా కమిటీలను ఏర్పాటు చేస్తామని,మహిళా న్యాయ పారిశ్రామిక విభాగాలలో అధికారిక కమిటీలను వేయనున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మన్ దప్పు వీరస్వామి, బిచ్చల మైసయ్య,నరి కడప విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కుల గణన ఒక చారిత్రాత్మకం..

**- తెలంగాణలో పెరగనున్న బీసీల రాజకీయ అవకాశాలు..**

**- మాటల్లో కాదు చేతల్లో చూపిన నాయకుడు రేవంత్ రెడ్డి**

**- బీసీ లోకమంతా కాంగ్రెస్ పార్టీకి,సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం..**

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06(నిజం చెపుతాం)దేశంలో ఎక్కడ లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగణన చారిత్రాత్మకమని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ అన్నారు. తెలంగాణలోని బీసీల పక్షాన ధన్యవాదాలు తెలుపుతూ...ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో పోత్నాక్ ప్రమోద్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ...దశాబ్దాలుగా బీసీలలో రాజకీయ చైతన్యం ఉన్నా రాజకీయ ప్రాతినిధ్యం అవకాశం లేక చాలామంది బీసీలు నాయకులుగా ఎదగలేక పోయారని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బృహత్ సంకల్పంతో కుల గణనని చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ప్రజలకు సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తున్న దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రానున్న రోజుల్లో బీసీ బిడ్డలంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు



రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీలమంతా రుణపడి ఉంటామన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి జన్మదిన వేడుకలు



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి6,(నిజం చెపుతాం): కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ వద్ద ఘనంగా నిర్వహించారు. నాయకులు అభిమానులు ఆయనకు శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ్మా, దోనూరు జైపాల్ రెడ్డి,జక్కలి ఐలయ్య యాదవ్,మందుగుల బాలకృష్ణ,ఏపూరి సతీష్,బుజ్జి నాయక్,వీరమల్ల వెంకటేష్ గౌడ్,కోన్ రెడ్డి నరసింహ్మా,బాలు నాయక్,రమేష్ నాయక్,కిషన్ నాయక్,రిపోర్టర్ వెంకటేశం,సంగిశెట్టి ధనుంజయ్,రాచకొండ రమేష్ బాబు,ఉప్పల కృష్ణ,ఉప్పల నాగరాజు,దూసరి వెంకటేష్ గౌడ్,విడం సాయి కిషోర్ నేత,కొండ నవీన్ గౌడ్, అభిమానులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం..



అడవిదేవులపల్లి:ఫిబ్రవరి 06(నిజం న్యూస్) అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని వేంచేసి ఉన్నటువంటి శ్రీ శ్రీ మహిషాసుర మర్దిని కనకదుర్గమ్మ అమ్మవారి ప్రతిష్ట వార్షికోత్సవ సందర్భంగా మిర్యాలగూడ డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలను అడవిదేవులపల్లి మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కొత్త మర్రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక దారుఢ్యానికి, మరియు మానసికొల్లాసానికి,అలాగే స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ క్రీడలు నిర్వహిస్తున్నటువంటి అడవిదేవులపల్లి 11 స్టార్స్ యూత్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కేశవబోయిన కొండలు, పచ్చిపాల లింగయ్య, ఇండ్ల అంజిబాబు, ఎర్రగాని రాంబాబు గౌడ్, దేవుడు,నంద్యాల బాలకృష్ణ,వెంకటేష్,సురేష్,కొత్రా వెంకటేష్, యడవెల్లి చింటు, కొత్రా జయనందరావు,మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



మునుగోడు ఫిబ్రవరి 06 (నిజం న్యూస్): మునుగోడు గ్రామంలో నిన్న అనగా తేదీ 05.02.2025 రోజు సాయంత్రం సమయములో ఒక మైనర్ బాలుడు తప్పిపోయిన విషయములో మైనర్ బాలుని తల్లి ఫిర్యాదు ఇవ్వగా, వెంటనే మునుగోడు పోలీసు వారు కిడ్నాప్ కేసు నమోదు చేసి, నిన్న సాయంత్రం నుండి చండూర్ సి.ఐ వెంకటయ్య అద్వర్యములో అట్టి మైనర్ బాలుడు కోసం గాలింపు చర్యలు చేపట్టి, ఈ రోజు అనగా తేదీ 06.02.2025 రోజు చండూర్ సి.ఐ వెంకటయ్య వారి సిబ్బందితో కలిసి ఫిర్యాది ఇంటికి వెళ్ళి , ఫిర్యాది ఇంటి చుట్టుప్రక్కల వెతకగా ఫిర్యాది ఇంటి ప్రక్కన గల వట్టికోటి నర్సింహా ఇంటి పైన సదరు మైనర్ బాలుడు ఉండగా, వెంటనే మైనర్ బాలుడు ని వారి తల్లిదండ్రులకు అప్పచెప్పనైనది. ఇట్టి విషయములో కె. శివరాంరెడ్డి, %ఐుూా%, నల్గొండ చండూర్ సి.ఐ వెంకటయ్య ను అబినందీచనైనది...

## శ్రీ మార్కండేశ్వర దేవస్థానం జాతర వాల్ పోస్టర్ దాత



### - పనుగోతు పాండు రంగ నాయక్-శోభ దంపతులకు ఘన సన్మానం

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి6, (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర 26వ వార్షికోత్సవ జాతరను నిర్వహించారు. ఈ నేపథ్యంలో జాతర యొక్క వాల్ పోస్టర్లకు వెంకం భావి తండా మాజీ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్-శోభ దంపతులు కుమారులు తరుణ్ నాయక్,ఆకాష్ నాయక్,లు దాతలుగా నిలిచారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు సురపెల్లి కూచెలు సభ్యులు కలిసి పాండురంగ నాయక్ దంపతులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య, మిర్యాల రాజరత్నం,కార్యదర్శి గుర్రం వెంకటేశం,కోశాధికారి ఎలె నరసింహ్మా,సహాయ కార్యదర్శి చిలుకూరు శ్రీనివాసులు,మాకంరామకృష్ణ,తదితరులు,పాల్గొన్నారు.

## స్థానికంగా ఉండని అంగన్వాడీ టీచర్లు...

**-ఇబ్బంది పడుతున్న అసిస్టెంట్ అంగన్వాడీలు.**
**-గర్భిణీలకు అందని పోషక పదార్థాలు అవకతవకలకు పాల్పడుతున్న సిబ్బంది.**





చందుర్తి ఫిబ్రవరి 6(నిజం న్యూస్):చందుర్తి మండలం లోని పలు అంగన్వాడీ కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించడం లేదని ఆయా అంగన్వాడి కేంద్రాలలోని అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామములో రెండు అంగన్వాడీ కేంద్రాలు ఉండగా బుధవారం రోజున ఓ అంగన్వాడి టీచర్ ఉదయం 9 గంటల వరకు కేంద్రంలో ఉండవలసి ఉండగా ఉదయం 9 గంటల 45 నిమిషాలకు అంగన్వాడి కేంద్రానికి వచ్చి విధులు నిర్వహిస్తుందని గ్రామస్తులు ఆరోపించారు. ఇది ఇలా ఉండగా మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాల టీచర్లు స్థానికంగా ఉండక సమయానికి అంగన్వాడీ కేంద్రానికి రాక వారు వచ్చేంతవరకు అసిస్టెంట్ అంగన్వాడీలు చూసుకోవలసిన బాధ్యత ఏర్పడిందని వారికి ఇబ్బందిగా మారిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మండలంలోని లింగంపేట గ్రామంలోని ఓ అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు అందించే పోషక పదార్థాలు గుడ్లు పాలను అందించడం లేదని గర్భిణీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గర్భిణీలు అంగన్వాడి కేంద్రాలకు వెళ్లి కోడిగుడ్లు ఇవ్వమని అడిగితే కోడిగుడ్లు రావడం లేదని మాటతో దాటేస్తున్నారని ఆ గ్రామానికి చెందిన గర్భిణీ ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై చందుర్తి అంగన్వాడి సూపర్వైజర్ ను వివరణ కోరగా ఈ విషయాలు మా దృష్టికి రాలేదని అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి. సమయపాలన పాటించని అంగన్వాడీ టీచర్లపై అలాగే స్థానికంగా ఉండని టీచర్లపై పై అధికారులకు నివేదికలు సమర్పించి వారి ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నూతనంగా ఎన్నుకోబడిన బిజేపి మండల కార్యవర్గానికి సన్మానం



చందుర్తి ఫిబ్రవరి 6(నిజం న్యూస్): చ%శీ%దుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మొకిలె విజేందర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన మండల కార్యవర్గ సభ్యులకి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య పాల్గొని నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు, కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానం చేశారు. అనంతరం చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ ని పటిష్ట పరచాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజేపి పార్టి బలపరిచిన అభ్యర్థుల్ని గెలిపించుకోనె విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యక్షులుగా లోకోజీ సతీష్ ( మల్యాల ), ఎల్లలా తిరుపతి రెడ్డి రామారావుపల్లి), మట్క%శీ% మల్లేశం (చందుర్తి). ప్రధాన కార్యదర్శులుగా మర్రి మల్లేశం(చందుర్తి), కార్యదర్శులుగా అయోధ్య పర్షరాములు(జోగాపూర్), కొక్కుల నరేష్ (లింగ%శీ%పేట), నాయుని బాపు రెడ్డి(మరిగడ్డ), పత్తిపాక శ్రీనివాస్ (మల్యాల), కార్యవర్గం సభ్యులు గా గంగిపెల్లి మల్లేశం సనుగుల, ఉగిలే శ్రీనివాస్ కిష్టంపేట, కార్యకర్తలు సీనియర్ నాయకులు చిలుముల హనుమయ్య చారి, బద్దం తిరుమల్ రెడ్డి, చిర్ల మహేష్, అజమెరా రవి నాయక్, నరగుల సాగర్, గడ్డం రగు, జలగం శ్రీనివాస్ రావు, సునికి రాజు, ఈగ శ్రీధర్, చక్యాల లక్ష్మి నారాయణ నాయకులు పాల్గొన్నారు

## బీసీ కుల గణన,ఎస్సీ వర్గీకరణ అమలుకై కేబినెట్ తీర్మానం ఆమోదం తెలిపిన సంధర్బంగా...



### -సీఎం రేవంత్, ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య చిత్రా పటాలకు పాలాభిషేకం

మోటకొండూరు: ఫిబ్రవరి 06(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేక కార్యక్రమానికి నిర్వహించారు. బీసీ కుల గణన,ఎస్సీ వర్గీకరణ అమలుకై కేబినెట్ తీర్మానం బీసీల కుల గణన 42శాతం నిర్ధారించినందుకు కృతజ్ఞతగా తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్గ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య చిత్ర పటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండు రంగయ్య గౌడ్,మాజీ జెడ్పిటిసి కోంతం మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, మూటకొండూరు మండలంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు,గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,సీనియర్ నాయకులు,ఎన్.ఎస్.యు.ఐ,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కులగణనను మళ్లీ సర్వే చేయాలి

**-బీసీల 42 శాతం రిజర్వేషన్లు ఎటుబాయే**
**-మాట తప్పిన ప్రభుత్వం**
**-బీసీలకి మరోసారి మోసం**
**-టీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం వేములవాడ ఇన్చార్జి ఈర్లపల్లి రాజు**



చందుర్తి ఫిబ్రవరి 6(నిజం న్యూస్):బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని టిఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం వేములవాడ ఇన్చార్జి ఈర్లపల్లి రాజు డిమాండ్ చేశారు. పోయిన సంవత్సరం ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ సభ పెట్టి బీసీల రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని అన్నారు. ఉద్దేశపూర్వకంగానే బీసీ జనాభాను తగ్గించి చూపారు. 42 శాతం సీట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అంటుంది. కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాదు. చట్టబద్ధత కూడిన రిజర్వేషన్లను అమలు చేస్తేనే అన్నింట్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు అవుతాయి. జనాభాపరంగా దక్కాల్సిన రిజర్వేషన్లను అందకుండా చేసింది. బీసీలను మరోసారి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. తాజా కుల గణన ప్రకారం బీసీలు ఒక కోటి 85 లక్షల మంది ఉంటే దామాషా ప్రకారం 51 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి కానీ ఇటీవల సర్వే ప్రకారం రాష్ట్రంలో బీసీ జనాభా 46% ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుంది ఇది కచ్చితంగా మోసమే 2014 నాటి సమగ్ర కుటుంబ సర్వేలో 56% ఉన్న బీసీలు తాజా సర్వే నాటికి ఇంత భారీగా ఎలా తగ్గుతారు కొత్త ఫార్మాట్లో బీసీ కులాలను చేపట్టాలి బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి లేదంటే ఉద్యమిస్తాం అని అన్నారు....

## బండరాయి పాకుల గ్రామాన్ని సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వుడు చేయాలి



రేవెల్లి మండల రిపోర్టర్ 06 (నిజం చెపుతాం) రేవెల్లి మండలం బండరాయిపాకుల గ్రామంలో ఓటర్లు 1500 ఉన్నారు. అందులో ఎస్సీ, బుడగజంగం 500 ఓట్లు ఉన్నారు. దాదాపుగా 30 సంవత్సరాలుగా మా గ్రామంలో ఎస్సీ రిజర్వ్ కానందున ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటున్నామని కావున రాబోయే ఎన్నికలలో బండరాయపాకుల గ్రామాన్ని ఎస్సీ రిజర్వ్ చేయాలని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వనపర్తి డీపీఓ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మిద్దె నర్సింహా ఉపాధ్యక్షులు బంగారయ్య, ప్రధాన కార్యదర్శి మిద్దె రాములు, కమిటీ సభ్యులు మిద్దె శ్రీరాములు పాల్గొన్నారు.

## విజయ డైరీ పాడి ఉత్పత్తిదారుల ఆవేదన

ఇల్లంతకుంట ఫిబ్రవరి6(నిజం చెపుతాం ) తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ సిరిసిల్ల జిల్లా మేనేజింగ్ డైరెక్టర్ కి పాడి ఉత్పత్తిదారుల ఆవేదన తేదీ01-01-2024 సంవత్సరము నుండి పాల బిల్లును సరిగా చెల్లించడం లేదు ఇప్పటికి కూడా మూడు బిల్లులు పెండింగ్లో ఉన్నాయి తొమ్మిదవబీ11వ బిల్లులు జనవరి 25 బిల్లు కూడా పెండింగ్ అవుతుంది. 50 వేల కోట్ల రూపాయలు రిలీజ్ చేసినామని పత్రికా ప్రకటన తెలిపినారు టీవీలో కూడా చెప్పినట్టుగా ఉంది ఇంతవరకు ఏమైనట్టు పై రూపాయలు ఇస్తామని అంటున్నారు నాలుగు రూపాయలు బోనస్ జమ చేసి ఇస్తామన్నారు ఇంతవరకు ఏదీ లేదు. ఇప్పటికైనా దయచేసి పాడి రైతుల యొక్క బాధలు అర్థం చేసుకొని సకాలంలో వారి డబ్బులు చెల్లించగలరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే రైతులు వేరే ప్రైవేటు డైరీలకు వెళ్లే అవకాశం ఉంది దయచేసి సకాలంలో బిల్లులు పంపిస్తారని ఆశిస్తున్నాము. విజయ డైరీ పాడి రైతులు...

## నులి పురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు



గోపాల్పేట్ మండల్ రిపోర్టర్ తేదీ 6 గురువారం (నిజం చెబుతం) 10 వ తేదీన జరగబోయే నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా గోపాల్ పేట్ మండల ప్రజాపరిషత్ అధికారి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో %వీజూ% శ్రీనివాస్ గౌడ్, మండలం లోని స్కూల్ టీచర్లకు మరియు హెడ్ మాస్టర్స్ కు గ్రామపంచాయతీ సెక్రటరీలకు అల్ బెండ్ జోల్ మాత్రల గురించి మండల వైద్యాధికారిని కృష్ణ కుమారి గారు మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిద్దగౌడ్ గారు అవగాహన కల్పించడం జరిగినది

## బీఆర్ఎస్ పార్టీలోకి ఏదుల కాంగ్రెస్ పార్టీ నాయకులు చేరిక



**- పార్టీలోకి ఆహ్వానించినా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

ఏదుల మండలం రిపోర్టర్ 06 (నిజం చెపుతాం)అభివృద్ధికి బాటలు వేసింది మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన ఏదుల,కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఏదుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో చేరారు.గ్రామ పార్టీ అధ్యక్షులు అబ్దుల్లా నాయకత్వములో శేషిరెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి,భారత్ కుమార్ రెడ్డి,నరేందర్ రెడ్డి,సురేష్,రాజు,బుచ్చి రెడ్డి,భాస్కర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదుల మండల కేంద్రం చేయడంలో,ఏదుల రిజర్వాయర్ వంటి పథకాల వల్ల మండలం మొత్తం సస్యశ్యామలం చేశారని అభివృద్ధికి మారు పేరు నిరంజన్ రెడ్డి ఆ అన్నారు. సమాచార లోపం కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయామని అందుకే నిరంజన్ రెడ్డి కి అండగా నిలవాలని నిర్ణయించామని అన్నారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్,సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి,రాజు రెడ్డి మాజీ ఎం.పి.టి.సి,రమేష్ మాజీ సర్పంచ్,సునీల్ కుమార్ మాజీ సర్పంచ్,శేషయ్య మాజీ ఉపసర్పంచ్,జాన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## టీయుడబ్ల్యూజె (ఐజేయు) రేవల్లి మండల నూతన కమిటీ అధ్యక్షులు గా హరీష్



రేవల్లి మండల టియుడబ్ల్యూజే (ఐజేయు) కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా టిడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నల్లగండ్ల హరీష్ (వీ6 వెలుగు), ఉపాధ్యక్షులు: వాడల రామకృష్ణ (దిష), జనరల్ సెక్రెటరీ: ఏ. నవీన్ కుమార్,(ఆంధ్ర జ్యోతి) కోశాధికారి: నాగం చంద్రశేఖర్ రెడ్డి (సూర్య), కార్యవర్గ సభ్యులు: దామోదర్ (ఆంధ్ర ప్రభ), నాగేశ్వర్ (ప్రజా ప్రతిభ), శేఖర్ (జనం సాక్షి), సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది.

## పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ పక్షాన జిల్లా విద్యాశాఖ అధికారికి సన్మానం




డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 06 నిజం న్యూస్ మరిపెడ మండల కేంద్రంలలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి బంజారా సాంస్కృతిక సమ్మేళనానికి విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ఆంధ్రూ రవీందర్ రెడ్డి గారిని పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ పక్షాన ఘనంగా సన్మానించినట్లు మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మరిపెడ మండల గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్ నాయక్ జిల్లా బాధ్యులు నగేష్ తదితరులు పాల్గొన్నారు

# సి కత్తిగూడెం ర్యాంప్ సంగతి ఏంటి?

మొదటిపేజీ తరువాయి..

**- ఇప్పటివరకు జరిగిన అక్రమాలపై ఏం చర్యలు తీసుకుంటారు?**

**- నిబంధనలు అతిక్రమించి తవ్విన తవ్వకాల మాట ఏంటి?**


ఫిబ్రవరి 6(నిజం చెపుతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అక్రమాలకు నిలయంగా 17 ర్యాంప్ లు నిలిపివెయ్యనున్నట్లు స్వయంగా ముఖ్యమంత్రే ఈ మాట అన్నట్లు మెయిన్ స్ట్రీమ్ మీడియా కథనాలు వెలువడుతున్నాయి. అయితే ప్రస్తుతం ఈ వార్త చర్చలో మండలంలో తీవ్ర చర్చకు దారితీసిందనే చెప్పాలి!ఇందుకు ప్రధాన కారణం సి కత్తిగూడెం కేంద్రంగా నడుస్తున్న డిసిల్టింగ్ ర్యాంపుపైనే అందరి దృష్టి అని చెప్పాలి.



దాదాపు 9 లక్షల్ల క్యూబిక్ మీటర్ల గల ర్యాంప్ లో అపరిమితమైన అక్రమాలు చోటు చేసుకున్నాయనేది బహిరంగ రహస్యమే.నిబంధనలకు విరుద్ధంగా సదరు రైజింగ్ కాంట్రాక్టర్ విచ్చలవిడిగా తవ్వకాలు చెపట్టినట్లు తెలుస్తోంది.సదరు రైజింగ్ కాంట్రాక్టర్ తవ్వకాలు చూసి ఇటీవల ర్యాంపు ల్లో తనిఖీలు చేపట్టిన అధికారులు సైతం విస్తు పోయినట్లు తెలిసింది! లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుక చెయ్యడానికే సంవత్సర కాలం పడితే సదరు గుత్తేదారు మాత్రం నాలుగు ఐదు నెలల్లోనే దాదాపు 6 లక్షల క్యూబిక్ మీటర్లను వెలికితీసి విక్రయించినట్లు తెలిసింది! ఎక్కడ పడితే అక్కడ తవ్వకాలు చేపట్టడం అమ్ముకోవడం సైతం జరిగినట్లు తెలుస్తోంది.మండల రెండు ర్యాంపులు నడుస్తున్నప్పటికీ సి కత్తిగూడెం ర్యాంప్ లో పెద్ద ఎత్తున అక్రమాలు చోటుకున్నాయి అనేది ప్రధాన ఆరోపణ. ఇందులో భాగంగానే 17 ర్యాంపు లు నిలిపివెస్తున్నారనే వార్తతో అందరూ సి కత్తిగూడెం వైపే చూస్తున్నారు.సి కత్తిగూడెం ర్యాంప్ నిలిపివెయ్యలనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.సి కత్తిగూడెం ర్యాంప్ అనే అనేక అక్రమాలకు అడ్డగా మారిందనే ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా ఇలాంటి అక్రమాలను కట్టడి చెయ్యాలంటే సి కత్తిగూడెం లాంటి ర్యాంపు సీజ్ చెయ్యడమే మంచిదనే అభిప్రాయం వ్యక్తం అవుతున్నాయి.

### నిలిచిపోనుందా? మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపిల అండదండలతో ముందుకు నడుస్తోందా?..







# మూడు పూలు ఆరు కాయలుగా మట్టి మాఫియా

### - బడా కాంట్రాక్టర్ల చేతిలో కరుగుతున్న గుట్టలు




మొదటిపేజీ తరువాయి..

ప్రకృతి సంపదకు ఆనవాళ్లు గుట్టలు. ప్రకృతి రమణనీయతకు అద్దంపట్టేలా పచ్చందాలను తన ఒడిలో బంధించుకుని ఆహ్లాదం పంచేవి గుట్టలు. వందల ఏళ్ల నుంచీ చరిత్రకు సజీవ సాక్ష్యంగా ఉంటూ స్థానికతకు నిలువుటద్దంలా నిలుస్తున్న గుట్టలు క్రమంగా కరిగిపోతున్నాయి. అధికారుల కళ్లముందే దర్జాగా సాగుతున్న మట్టిదందా అక్రమార్కులకు కాసులు కురిపిస్తుండగా.. ప్రకృతి సంపద రోజురోజుకు కరిగిపోతోంది. జోరుగా సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలతో గుట్టలన్నీ ఆనవాళ్లు లేకుండా కనుమరుగవుతున్నాయి. ప్రభుత్వానికి ఆదాయమైనా వస్తుందా అంటే అదీ లేదు. మామూళ్ల మత్తులో జోగుతున్న అధికార యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతో.. అక్రమార్కులకు గుట్టలు కాసులు కురిపిస్తుండగా.. ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోంది.రాష్ట్రంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం అధికంగా ఉన్న ప్రాంతం కావడంతో పోటీ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మణుగూరు పరిసర ప్రాంతంలో ప్రకృతికి రమణీయతకు అద్దంపట్టే గుట్టలు అనేకం ఉన్నాయి. పినపాక నియోజకవర్గం అన్ని మండలాల్లో దాదాపుగా అనేకం గుట్టలు ఉన్నాయి. కానీ..ఏళ్లుగా అధికారుల ఉదాసీనత, అక్రమార్కుల కాసుల కక్కుర్తితో గుట్టలన్నీ అన్యాక్రాంతం ఆవుతున్నాయి. ఇష్టారాజ్యంగా సాగుతున్న మట్టి తవ్వకాలతో పచ్చదనం కనుమరుగైపోతూ గుట్టలన్నీ కరిగిపోతున్నాయి. ఈ పరిణామం పర్యావరణంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. అయినప్పటికీ గుట్టల నుంచి మట్టి తవ్వకాలకు మాత్రం అడ్డుకట్ట పడటం లేదు దీని వెనుక రాజకీయ పార్టీల హస్తం ఉన్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు రాజకీయ నాయకుల అండదండలు అధికారులు అండదండలతో ఈ మట్టి మాఫియా జరుగుతున్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు దీనిపై దృష్టి సారించి మట్టి బకాసురుల చెర నుండి ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలని ముక్తకంఠంతో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ప్రతిభ వున్న క్రీడాకారులను ప్రోత్సహిస్తాం...

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 06 (నిజం చెపుతాం) మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ -2025 పథకాలు సాధించిన జిల్లా పోలీసు సిబ్బందికి అభినందన.క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలో మూడు రోజుల క్రితం ముగిసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన 1) ఏ, యాదగిరి, ఏ ఆర్ ఓ సి-2017 తైకాండ లో బంగారు పతకం 2) ఇ, ఈశ్వర్ ఏఆర్పిసి - 2253 కరాటేలో వెండి పథకాలు సాధించిన పోలీసు క్రీడాకారులను వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ గురువారం రోజు తన ఛాంబర్ లో శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లా పోలీసు సిబ్బందికి తమ విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను మరియు వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా మరియు నూతనత్తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి క్రీడాలలో పాల్గొనడానికి అనుమతిస్తూ ప్రోత్సహిస్తూన్నామని పేర్కొన్నారు. క్రీడా పోటీల ద్వారా వివిధ రకాల పోలీస్ విభాగాల మధ్య సుహృద్భావ వాతావరణం మరియు సమిష్టితత్వం ఏర్పడుతుందన్నారు. క్రీడా పోటీలో పాల్గొనడం ద్వారా సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో పని చేసే అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులు వివిధ క్రీడల్లో తమకున్న ప్రత్యేక ప్రతిభను ఇటువంటి పోటీల్లో పాల్గొని ప్రదర్శించాలని దాంతోపాటు ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కూడా అదే అంకితభావాన్ని ప్రదర్శించాలని సూచించారు.రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభ కనపర్చి జిల్లాకు మధ్య పేరు తీసుకురావాలని ఎస్పీ ఆశభావాన్ని వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమములో సాయుధ దళాల అదనపు ఎస్పి, వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# వేధింపులకు గురైన అమ్మాయిలకు భరోసా కేంద్రం ఏర్పాటు



### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 06 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా గురువారం ఉదయం పట్టణంలోని ఆర్టీసీ కాలనిలో ఉన్న భరోసా కేంద్రంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి భరోసా కేంద్రంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో ఉన్న అమ్మాయిలు కావచ్చు మహిళలు కావచ్చు సమాజంలో లైంగిక వేదింపులు లేదా బాల్య వివాహాలు, గృహ హింసకు గురి అయితే భరోసా 1098 లేదా సమీప పోలీస్ స్టేషన్, 100 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అన్యాయానికి గురైన వారి వివరాలు గోప్యంగా ఉంచుతూ సత్వర న్యాయం, ఆర్థిక, విద్యా సహకారాలు అందించేందుకు భరోసా కేంద్రం పనిచేస్తుందన్నారు. భరోసా కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలు ఉంటారని, పోలీస్ శాఖ, న్యాయ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి బాధితులకు న్యాయం చేకూర్చడం జరుగుతుందన్నారు. భరోసా ఏర్పాటు చేసిన తర్వాత 43 కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయడం జరిగిందన్నారు. 2024 సంవత్సరంలో జిల్లాలో 11 బాల్య వివాహాల కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.బాల్య వివాహం చేయడం చట్ట విరుద్ధమని, ఎవరైనా బాల్య వివాహం చేసేందుకు ప్రయత్నం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యక్షంగా లేక పరోక్షంగా బాల్య వివాహంలో భాగస్వాములైన వారిని సైతం ఉపేక్షించబోమని చెప్పారు.సంవత్సర కాలంలో అమ్మాయిలు, మహిళలకు అండగా ఉండి మంచి భరోసా కల్పించినందుకు భరోసా కేంద్రం సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ బాధిత అమ్మాయిలకు, మహిళలకు వైద్య పరంగా, న్యాయ సేవా పరంగా, విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ నుంచి కొంత ఆర్థిక సహాయం చేస్తూ భరోసా కేంద్రం అండగా నిలుస్తుందని కొనియాడారు.సంవత్సర కాలములో మంచి ఫలితాలు సాధించినందుకు సిబ్బందిని అభినందించారు. బాధిత అమ్మాయిలు, మహిళలకు అండగా ఉంటూ వారిలో నమ్మకాన్ని కల్పించి తిరిగి తన దైనందిన జీవన శైలిలో జీవించే విధంగా భరోసా కేంద్రం పనిచేస్తుందన్నారు. అంతే కాకుండా భరోసా కేంద్రం సిబ్బంది విద్యాలయాలకు వెళ్లి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల పై అమ్మాయిలకు అవగాహన కల్పించడం, బాధితులు మానసిక క్షోభకు గురి కాకుండా ధైర్యంగా ముందుకు వచ్చి కేసులు పెట్టే విధంగా వారికి ధైర్యాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. మంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు .అనంతరం విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ నుంచి అయిదు మంది బాధితులకు 36 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డిఎస్పీ వేంకటేశ్వర రావు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, భరోసా కోఆర్డినేటర్ శిరీష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భరోసా ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం...

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 06 (నిజం చెపుతాం)భరోసా కేంద్రం ద్వారా మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి అవసరమైన న్యాయం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఐఏఎస్ అన్నారు. అత్యాచార బాధితులకు, వైద్య,న్యాయ, సైకాలజికల్ సపోర్టు, వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీస్ శాఖ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నడుపుతూ సేవలందించి, జిల్లా ప్రజల మన్ననలు పొందిన వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమైన తేది: 06-02-2024 నుండి అనగా ఒక సంవత్సరం ఇప్పటి వరకు విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా భరోసా కేంద్రం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధితులుగా హాజరైన జిల్లా కలెక్టర్,ఆదర్శ సురభి ఐఏఎస్,జిల్లాఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ గార్లు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ సంజిత్ గంగ్వార్ ఐఏఎస్ సంబంధిత అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని రకాల సేవలను ఒకే గొడుగు క్రింద అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రాన్ని తేది: 06.02.2024, నాడు ప్రారంభించడం జరిగిందన్నారు.భరోసా సెంటర్ నందు శిక్షణ



పొందిన సిబ్బంది, భాదిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో కొండత ధైర్యాన్ని నింపుతూ.., సమస్యలతో భరోసా సెంటర్ కు వచ్చిన వారికి నిష్ణాతులైన కౌన్సర్ లచే కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, పోక్సో మరియు అత్యాచార కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు (మెడికల్, లీగల్ మరియు కాంపెన్సేషన్) ఒకే వేదికగా అందిస్తూ, భాదితులకు బాధ నుండి విముక్తి కల్పిస్తూ సత్వర న్యాయం చేకూరేలా సేవలందిస్తున్న భరోసా సిబ్బంది సేవలను కలెక్టర్ కొనియాడారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... భరోసా కేంద్రం ద్వారా పోక్సో మరియు మహిళల పై అత్యాచార కేసులను నియంత్రించడానికి స్కూల్, కళాశాల లలో తరుచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోక్సో కేసు నమోదు అయినప్పటి నుండి చివరి వరకు బాధితులకు అండగా వుంటూ, నేరస్తులకు శిక్ష పడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని అన్నారు. భరోసా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎళ్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, సిడబ్ల్యుసి, సఖీ సెంటర్ తదితర డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని ఎస్పీ తెలిపారు. ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు, వైద్యం, సైకాలజీ తదితర సేవలు అదించడం జరుగుతుందని అన్నారు. నిరాదరణకు గురైన మహిళలు బాలలకు భరోసా కల్పించేందుకు వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 47కేసులు నమోదు కాగా 37 ఫోక్సో కేసులు ఉన్నాయని అన్నింటికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న 6 మంది బాధిత మహిళలకు 87,500/- రూపాయలు అందించడం జరిగిందనీ. పిల్లలకు 24/7 సేవలు అందిస్తుందన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్పీ గార్లు భరోసా బాధితులకు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్, సంజిత్ గగ్వార్, వనపర్తి డీఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి, సుధారాణి, వనపర్తి సీఐ, కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ 2వ ఎస్సై, బాలయ్య, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, భరోసా కేంద్రం కోఆర్డినేటర్, శిరీష, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, రాంబాబు, భరోసా సిబ్బంది, భరోసా బాధితులు, షీ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ఎవరైనా మిలర్లతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### - రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 06 (నిజం చెపుతాం)యాసంగి సీజన్ లో వచ్చే వరి ధాన్యాన్ని సజావుగా కొనుగోలు చేసేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.ప్రభుత్వం ఇచ్చిన వరి ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్ల పై ఉక్కుపాదం మోపాలి.అధికారులు ఎవరైనా మిలర్లతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన గురువారం మధ్యాహ్నం యాసంగి పంటల దిగుబడి అంచనా, కొనుగోలు, సి.యం.ఆర్ ధాన్యం పై అదనపు కలెక్టర్లు రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు.యాసంగీ సీజన్ లో సైతం వరి సాగు భారీగా జరుగుతుందని, ధాన్యం కొనుగోలుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే సజావుగా పూర్తి చేయవచ్చన్నారు. ఖరీఫ్ సీజన్ లో మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు కేంద్రాలకు ఇచ్చిన టార్పలిన్ లు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలను సురక్షితంగా తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.హార్వెస్టర్లను ముందుగానే పిలిపించి ఒక సమావేశం నిర్వహించాలని, వరి కోతలు చేసేటప్పుడు




18-20 ఆర్.పి యం తో కోతలు చేయాలని, తద్వారా తాలు, చెత్త లేకుండా నాణ్యమైన గింజలు పొందవచ్చన్నారు. డీజిల్ మిగిలించుకోడానికి తక్కువ ఆర్.పి యం.తో యంత్రాలు నడిపి రైతులకు తాలు, చెత్తతో ఇబ్బంది పడే విధంగా చేస్తుంటారన్నారు. అదేవిధంగా అధికారులు తరుచుగా మిల్లులను తనిఖీ చేయాలని, ఖరీఫ్ లో ఇచ్చిన ధాన్యం నిల్వలు తక్కువ ఉంటే మాత్రం మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలని, అలా జరగని పక్షంలో అధికారుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యాన్ని పక్కదారి పట్టించే మిల్లర్ల పై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు



మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో యాసంగి సీజన్ లో 1.40 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతుందని, దాదాపు 3.78 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రావడానికి అవకాశం ఉందన్నారు. వచ్చిన ధాన్యం మొత్తం కొనుగోలు చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో సి.యం.ఆర్ ధాన్యం ఇవ్వని డిఫాల్ట్ మిల్లుల పై ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందని, మిల్లర్లకు సహకరించిన సిబ్బంది పై సైతం చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. తరచుగా మిల్లులను తనిఖీ చేసి వివరాలు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నామని వివరించారు.జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, డి.యం జగన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బీమా పథకాలు అమలయ్యే విధంగా చర్యలు..

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 06 (నిజం చెపుతాం)గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపులు, సమన్వయ సమావేశంలో కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలు చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్నవి కానీ ప్రయోజనాలు చాలా గొప్పగా ఉన్నాయని తెలిపారు. జీవన్ జ్యోతి భీమా కొరకు సంవత్సరానికి రూ. 430 సురక్ష యోజనకు కేవలం 20 రూపాయలు కట్టాల్సి ఉంటుందన్నారు. వినియోగదారుడు మరణిస్తే భీమా ద్వారా కుటుంబ సభ్యులు ఆర్థిక ప్రయోజన పొందుతారని తెలిపారు. ఇంతటి మహత్తరమైన భిమాల పై ప్రజలకు అవగాహన లేదని అందువల్ల వినియోగదారు లు బ్యాంకుకు వచ్చినప్పుడు లేదా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి భీమా పాలసీలు చేయించాలని సూచించారు. రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు తప్పకుండా భీమా చేయించాలని ఆదేశించారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, వారందరికీ ఈ బీమా పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఖాతాదారుకు ఈ బీమా పథకాలను వివరించి, నమోదు చేసుకునేలా చేయాలన్నారు. స్వయం సహాయక బృందాల్లో ఉండే మహిళలకు ప్రతి ఒక్కరికి కేంద్ర బీమా పథకాలు వర్తింపచేయాలని డి ఆర్ డి ఓ కు సూచించారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి రూ.430 కడితే రూ.2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే రూ.లక్ష, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే రూ.2 లక్షల భీమా వస్తుందని అవగాహన కల్పించాలన్నారు.అదేవిధంగా, రైతులకు ప్రజలకు ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమాజంలో ప్రతి వర్గానికి ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించి ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కృషి చేయాలన్నారు.ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యోజన ద్వారా 35 శాతం సబ్సిడీ తో రుణాలు ఇస్తుందని, స్వయం ఉపాధి కొరకు ముందుకు వచ్చే వారందరికీ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యోజన కింద రుణాలు ఇవ్వాలని సూచించారు. ప్రజలకు సబ్సిడీ పథకాల పై అవగాహన ఉండదని, బ్యాంకు కు వచ్చే వారికి వివిధ రకాలైన సబ్సిడీ రుణాల పై అవగాహన కల్పించి రుణాలు అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు.పీఎం విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి వెరిఫికేషన్ పూర్తయి, బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న 927 దరఖాస్తులను వెంటనే మంజూరు చేసి గ్రౌండింగ్ చేయాలని సూచించారు.ఎస్సీ కార్పొరేషన్ రుణాల గురించి మాట్లాడుతూ 2018-19 లో స్వయం ఉపాధి కొరకు ఎస్సీ శాఖ ద్వారా మంజూరు అయి, ఇంకా పెండింగ్ లో ఉన్న 23 సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు ఏంటని బ్యాంకర్లను, ఎస్సీ కార్పొరేషన్ ఈడీని ప్రశ్నించారు. ఆయా రుణాలు వేగంగా గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్దిదారుని వారీగా రుణం గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు తెలుసుకుని బ్యాంకర్లతో కలిసి పరిష్కారం దిశగా పని చేయాలన్నారు.గిరిజనుల ఆర్థికాభ్యున్నతికి 80 శాతం రాయితీపై ప్రభుత్వం ఏటా ట్రైకార్ (ట్రైబల్ కార్పొరేషన్)



రుణాలు కేటాయిస్తుందని, అందులోభాగంగా జిల్లాలో ఇంకా పెండింగ్ లో ఉన్న రుణాలను గ్రౌండింగ్ చేయించే విధంగా దగ్గరుండి చర్యలు తీసుకోవాలని గిరిజన శాఖ అధికారిని ఆదేశించారు.ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రస్తుతం ఇటుక కు డిమాండ్ ఉందని, దీనికి సంబంధించి జిల్లాలో కొరత ఏర్పడిందని ఎవరైనా ఇటుక తయారి యూనిట్లు పెట్టేవారు ఉంటే పీఎం ఈజీపీ కింద వారికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. యువత ఎవరైనా సేవా, పరిశ్రమిక రంగంలో రాణించేందుకు ఆసక్తి ఉంటే పీఎంఈజీపీ పథకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా నాబార్డ్ వారి పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, డీఆర్డీవో పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, గిరిజన శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ వైఈడీ మల్లిఖార్జున్, ఏఎల్డిఎం సాయి, ఇండస్ట్రీస్ జీఎం, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పాలమూరు జిల్లా సాగు, తాగు నీటి అవసరాలు తీర్చండి

**- సానుకూలంగా స్పందించిన డీకే**
**- మంత్రి జూపల్లి కృష్ణారావు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 06 (నిజం చెపుతాం)నారాయణపూర్ ప్రాజెక్ట్ నుంచి జూరాలకు నీటి విడుదల చేయండి. కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, నీటి పారుదల శాఖ మంత్రి డీకే శివకుమార్ కు మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు విజ్ఞప్తి.మంత్రుల వెంట ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, గవినోళ్ల మధుసూదన్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఉన్నారు.నీటి ఇబ్బందులను వివరించిన మంత్రుల బృందం.నీటి విడుదలకు సానుకూలంగా స్పందించిన డీకే.నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి 4 టీఎంసీల నీటిని విడుదల చేస్తామని హామీనిచ్చిన డీకే.బెంగళూర్, కర్నాటకలోని నారాయణపూర్ డ్యాం నుంచి 5 టీఎంసీల నీటిని విడుదల చేసి ఉమ్మడి పాలమూరు జిల్లా సాగు, తాగునీటి అవసరాలు తీర్చాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దారామయ్యను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. సీయం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, గవినోళ్ల మధుసూదన్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ .. మంగళవారం బెంగళూర్ లో సీయం సిద్దారామయ్యను కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం నీటి పారుదల శాఖ మంత్రి డీకే శివకుమార్ ను కలిసి .. నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయాలని కోరారు.ఉమ్మడి పాలమూరు జిల్లా వరప్రదాయని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వేగంగా అడుగంటుతోందని, రోజు రోజుకూ నీటి నిల్వలు తగ్గిపోయి నీటిమట్టం పడిపోతోందని వారికి వివరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులు, ప్రజలకు సాగు,తాగునీరు అందించే జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం నిరాశాజనకంగా ఉందని,ప్రస్తుత పరిస్థితుల్లో, ఈ ప్రాంతం తీవ్రంగా సాగు, తాగునీటి కొరతను ఎదుర్కొంటోందని, దీంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో ఫిబ్రవరి 4, 2025 నాటికి నీటి నిల్వ తీవ్రంగా తగ్గిపోయి కేవలం 1.7 టీఎంసీకి చేరిందని, పరిస్థితి ఇలాగే సాగితే నీటిమట్టం డెడ్



స్టోరేజీకి పడిపోతుందనే ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల తాగునీటి సరఫరా, పంటలకు అవసరమైన సాగునీటి అవసరాలపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడిందని, పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొని ఉందని, లక్షలాది మంది రైతుల జీవనోపాధిపై ప్రభావం పడుతుందని నీటి సంక్షోభంపై వారికి వివరించారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు వరప్రదాయిని అని,జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, భీమా ప్రాజెక్ట్ వంటి ప్రధాన ప్రాజెక్టులకు నీటిని అందిస్తూ సాగు, తాగునీటి అవసరాలను తీరుస్తుందని తెలిపారు. ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా సుమారు 2.5 లక్షల ఎకరాల వ్యవసాయ భూమికి నీరు అందుతోందని, ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, నీటి నిల్వల తగ్గుదల కారణంగా ప్రస్తుత పంటలకు కనీసం రెండు తడులు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అంతేకాక, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 30 లక్షల మంది ప్రజలు తాగునీటి కోసం పూర్తిగా ఈ నీటి వనరుపైనే ఆధారపడి ఉన్నారని,నీటి నిల్వలు తగ్గుతుండటంతో గద్వాల్, వనపర్తి, కొల్లాపూర్, దేవరకద్ర, మక్తల్ నియోజకవర్గాల్లో తీవ్ర నీటి సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు ఈ ప్రాంతానికి తక్షణమే నీటి విడుదల జరగకపోతే, పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతారని, అదేవిధంగా తాగునీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చి ప్రజల దాహార్తిని తీర్చడం కష్టంగా



మారనుందని వివరించారు. ఇలాంటి పరిస్థితుల నుంచి గట్టెక్కించేందుకు చర్యలు తీసుకోవాలని, నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తక్షణమే 5 టీఎంసీల నీటిని విడుదల చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు, డిప్యూటీ సీయంకు మంత్రి జూపల్లి విజ్ఞప్తి చేశారు. నీటిని విడుదల చేయడం వల్ల తాగునీటి కష్టాలు తీరుతాయని, యాసంగి పంటలకు కూడా ఢోకా ఉండదని తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డీకే శివకుమార్.. 4 టీఎంసీల నీటి విడుదల చేస్తామని భరోసానిచ్చినట్లు మంత్రుల బృందం తెలిపింది.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

**- కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 6, (నిజం న్యూస్ )మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రినీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి, డిఈఐసి కేంద్రాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆర్బీఎస్కె ఆధ్వర్యంలో నడిచే (డిఈఐసి)ని తక్షణమే సేవలను ప్రారంభించాలని పిల్లలకు కావాల్సిన ఫిజియోథెరపీ, డెంటల్, తదితర సౌకర్యాలను కల్పించాలని సంబంధిత వైద్య అధికారులకు సూచించారు,ఆస్పత్రిలో డయాలసిస్ పేషెంట్లకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తొర్రూరు లో డయాలసిస్ సెంటర్ మిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎలాంటి ఆటంకాలు లేకుండా వైద్య సేవలు అందించాలని, సూచించారు, ఈ తనిఖీలో ఆయన వెంట జిల్లా ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, డాక్టర్ హర్షవర్ధన్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## సిద్ధార్థ మృతి కి కారకులైన బాలాజీ నర్సింగ్ హెూమ్ (సరస్వతి హాస్పిటల్) లైసెన్స్ రద్దు చేయాలి...




**- ఇంజక్షన్ వికటించి మృతి చెందిన బాలుడికి బాలాజీ నర్సింగ్ హెూమ్ పూర్తి బాధ్యత వహించాలి.**
**- సిద్ధార్థ కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.**
**- సిద్ధార్థ మరణం కి కారకులైన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.**
**పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6,( నిజం న్యూస్):సిద్ధార్థ మృతికి కారకులైన బాలాజీ నర్సింగ్ హెూమ్, సరస్వతి హాస్పిటల్ లైసెన్లను రద్దు చేయాలని పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తొరుర్రు పట్టణ కేంద్రంలోని బాలాజీ నర్సింగ్ హెూమ్ (సరస్వతి హాస్పిటల్) లో ఇంజక్షన్ వికటించి తొమ్మిదవ తరగతి చదువుతున్న బాలుడు సిద్ధూకు ఎక్కువ డోసు ఇవ్వడంతో బాలుడు సిద్దు మరణించాడు. సిద్ధార్థ మరణానికి కారపులైన బాలాజీ నర్సింగ్ హెూమ్ సరస్వతి హాస్పిటల్ లైసెన్సు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని కంఠయపాలెం గ్రామానికి చెందిన దాసరోజు సిద్ధార్థ అదే గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. జ్వరంతో బాధపడుతున్న సిద్ధార్థ ని చికిత్స నిమిత్తం తల్లి పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హెూమ్ కీ తీసుకొని రావడంతో డాక్టర్లు పరిశీలించి పరీక్షలు నిర్వహించి ఎక్కడోస్ ఇంజక్షన్ ఇచ్చారు. దాంతో క్షణాలలో మృతి చెందినట్లు తెలిపారని డాక్టర్ ఎక్కువ డోసు ఇంజక్షన్ ఇవ్వడంతో బాలుడు శ్వాస ఆడక మృతి చెందినట్లు తెలిపారు. పెద్దలకు వేసే ఇంజక్షన్ డోసు ఎక్కువ ఇవ్వడంతో బాలుడు సిద్ధార్థ మృతి చెందారు. సిద్ధార్థ కి ఇంజక్షన్ ఇచ్చి వారి మృతికి కారకులైన హాస్పటల్ యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారి లైసెన్ ను తక్షణమే రద్దు చేయాలని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా సిద్ధార్థ కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో బాలాజీ నర్సింగ్ హెూమ్ సరస్వతి హాస్పటల్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దు, వినేష్, ప్రకాష్, కృష్ణ, ప్రమోద్, వంశీ, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక కార్పొరేట్ల అనుకూలం బడ్జెట్...

**- ఉక్కు పరిశ్రమ సాధించేందుకు పోరాటం.**
**- విభజన హామీల వూసే లేదు. బితెలంగాణకు తీరని అన్యాయం.**
**- ప్రజా సంక్షేమ నిధులలో కోత.**
**- పేదలు కార్మికులు రైతులు,కూలీల వ్యతిరేక బడ్జెట్.**
**- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6,( నిజం న్యూస్) కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని, తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని, విభజన హామీలు ఊసే లేదని, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కు అతి గతి లేదని పూర్తిగా పేదలు, కార్మికులు, రైతులు, కూలీల వ్యతిరేక బడ్జెట్ అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య విమర్శించారు. గురువారం మహబూబాబాద్ లోని పెరుమాండ్ల జగన్నాథ%శీ% భవన్లో తెలంగాణ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సదస్సు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ, కేంద్రం ప్రవేశపెట్టిన 50 లక్షల 60 వేల కోట్ల బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలకు కోత విధించారాని విమర్శించారు. ఎరువుల రాయితీలలో 16,900 కోట్లు, ఆహార భద్రతా రాయితీలలో 14,454 కోట్లు,




గ్రామీణ ప్రాంతాల విద్యుత్ రాయితీలలో 9910 కోట్లు, గ్రామీణాభివృద్ధి రాయితీలలో 50 వేల 518 కోట్లు, ప్రధాని ఆవాస యోజన గృహ నిర్మాణ పథకంలో 293 కోట్లు, పట్టణ అభివృద్ధిలో 4,835 కోట్లు తగ్గించారని అన్నారు. ఉపాధి హామీ పథకంలో 30 కోట్ల మంది పనిచేస్తున్నారని వారికి 15 కోట్ల జాబ్ కార్డులు ఉన్నాయని రెండు లక్షల 50 కోట్ల నిధులు అవసరం ఉండగా కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారాని విమర్శించారు. కార్పొరేటు ధనవంతులు చెల్లించే ప్రత్యక్ష పన్నులను తగ్గించి మధ్యతరగతి పేదలు చెల్లించే పరోక్ష పనులను పెంచారని విమర్శించారు. కార్పొరేట్ పన్నులు 30 శాతం నుంచి 22 శాతం తగ్గించారాని, పేదలు మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసే అన్ని వస్తువుల ధరలు పెరిగిపోతున్నందున వాటి ద్వారా అన్ని రకాల పేదలు చెల్లించే పన్నులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే కూరగాయలు, పప్పులు, పండ్లు, పసుపు, ఉప్పు, నూనె, కారం, నిత్యవసరాలు పన్నులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారుతెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విడిపోయే క్రమంలో వెనుకబడిన తెలంగాణ అభివృద్ధికి ఇచ్చిన విభజన హామీలను అమలు చేయడంలో కేంద్ర బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని అన్నారు. విభజన హామీలైన బయ్యారం ఒక పరిశ్రమ ఏర్పాటు అతీగతి లేదన్నారు. గిరిజన యూనివర్సిటీకి, నిధులు కేటాయించలేదని అన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్న 2014 నుంచి 2024 వరకు బయ్యారం ఉక్కు పరిశ్రమను నినాదంగా వాడుకొని ఓట్లు సంపాదించుకుని అధికారంలోకి వచ్చాడని విమర్శించారు. బయ్యారంలో ఉక్కు సహజ వనరులలో నాణ్యత లేదని కేంద్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సింగరేణి పరిశ్రమ భాగస్వామ్యంతో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని బైలాడీలా నుంచి బయ్యారం వరకు 150 కిలోమీటర్లు రైల్వే లైన్ వేసి ఉక్కు సహజ మట్టిని తీసుకుని వచ్చి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని కేసీఆర్, కేటీఆర్ హామీ ఇచ్చారని, దానిని విస్మరించారని విమర్శించారు. టిఆర్ఎస్ ఇచ్చిన అబద్ధపు హామీలతోనే ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. కేంద్రంలో బిజెపి వ్యతిరేక ప్రభుత్వాలు ఉన్న కేరళ తమిళనాడు తెలంగాణకు బడ్జెట్ నిధు లలో తీవ్ర వివక్ష చూపించారని విమర్శించారు. బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. రాబోయే కేంద్ర బడ్జెట్ రీజియన్ సమావేశంలో కాంగ్రెస్కు చెందిన వరంగల్ ఎంపీ మహబూబాబాద్ ఎంపీలు నిధులు కేటాయించడానికి కృషి చేయాలని కోరారు. రాబోయే కాలంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం సిపిఎం పోరాడుతుందని స్పష్టం చేశారు ఈ సదస్సులో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, గునిగంటి రాజన్న, శెట్టి వెంకన్న, అల్వాల వీరన్న, కందునూరి శ్రీనివాస్, కుంట ఉపేందర్ లు పాల్గొన్నారు.

## ఆక్వా రైతులు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి



బాపట్ల (నిజం చెపుతాం)ఆక్వా రైతులు తమ చెరువులకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని బాపట్ల జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణ కిషోర్ తెలిపారు. గురువారం కర్లపాలెం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆక్వా ఇన్సూరెన్స్ పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆక్వా రైతులు నష్టపోయిన పరిస్థితుల్లో ఇన్సూరెన్స్ వారికి అండగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి మరియు మండలంలోని ఆక్వా రైతులు పలువురు అధికారులు పాల్గొన్నారు

# రైల్వే 3వ లైన్ నిర్మాణంతో మానుకోట వాహనదారులకు చుక్కలు చూపిస్తున్న రైల్వే.2.

**- రైల్వే ఇంజనీరింగ్ అధికారులకు ముందు చూపు లేని కారణంగా పట్టణ వాహనదారులకు చుక్కలు చూపిస్తున్న రైల్వే.**
**- మానుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కానీ, ఎంపీ కానీ, ఎమ్మెల్సీ కానీ మీరెవరైనా చొరవ తీసుకొని రైల్వే ఉన్న సాధికారలతో సంప్రదింపులు జరిపి సమస్యను సానుకూల పరచవచ్చు.**
**- కొత్త బజారు ఆఫీసర్స్ క్లబ్ నుండి గేటు వరకు ఉన్న రోడ్లు మూసివేయడం వల్ల పక్కనే ఉన్న మెటల్ రోడ్డు నుండి వాహనాలు వెళ్లడం వల్ల విపరీత మైన దుమ్ము , ధూళి వెలబడుతుంది.**
**- మూడవ రైల్వే లైను నిర్మాణం అయ్యేంతవరకు పట్టణంలోని వాహనదారుల పరిస్థితి ఇంతేనా?**
**- లేక జిల్లా రాజకీయ ప్రతినిధు లు రైల్వే ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేస్తారా?.**

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, జనవరి 6, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా అయినప్పటి నుండి చుట్టుప్రక్కల 100 గ్రామాల ప్రజలు మానుకోట పట్టణానికి వివిధ పనుల మీద రాకపోకలు సాగిస్తూ ఉంటారు. పాత బజా రు, కొత్త బజారు ఎప్పుడు ప్రజలతో రద్దీగా ఉంటుంది. ఇలాంటి సందర్భంలో రైల్వే మూడవ లైను నిర్మాణం చేపట్టడం జరిగింది. జిల్లా ప్రజలు ఎక్కువ శాతం రైల్వే అండర్ బ్రిడ్జి ద్వారా రాకపోకలు సాగించేవారు. ఈ అండర్ బ్రిడ్జి మూసివేయడం వల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. ఉన్న ఒక్క ఆర్ ఓ బి బ్రిడ్జి, మధ్యన ఉన్న రైల్వే గేటు. ఈ రెండింటి నుండి వాహనదారులు రాకపోకలు సాగిస్తూ ఉండేవారు. అలాంటిది మధ్య గేటు మూసివేయడం వల్ల వాహనదారులకు ఒక్క ఆర్ఓబి బ్రిడ్జి దిక్కయింది. కొత్త బజారు ఓసి క్లబ్ నుండి రైల్వే గేటు వరకు ఉన్న రోడ్డును కూడా రైల్వే అధికారులు మూసి వేయడం వల్ల జిల్లా కోర్టుల పక్కకు ఆనుకొని ఉన్న రోడ్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఆ రోడ్డు మట్టి రోడ్డు అయినందువల్ల ప్రతిరోజు వందలాది వాహనాలు



ఈ రోడ్డుపై వెళ్తున్నప్పుడు దుమ్ము, ధూళి ఎగిసిపడుతుంది. ఒక చిన్న వర్షం కురిసిన రోడ్డు మొత్తం బురదమయమై వాహనాలు నడుపుటకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే కానీ, ఎంపీ కానీ, ఎమ్మెల్సీ కానీ తమ నిధుల నుండి ఈ రోడ్డును మంజూరు చేస్తే కొద్దిలో కొద్దిగా వాహనదారుల కు మేలు జరుగుతుంది. అలాగే జిల్లా ప్రజా ప్రతినిధులు సంబంధిత జిల్లా ఇంజనీర్లతో, రైల్వే ఇంజనీర్లతో సంప్రదింపులు జరిపి పట్టణ ప్రజలకు వాహనదారుల కష్టాలను గట్టెక్కించిన వారు అవుతారని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు సంబంధిత రైల్వే అధికారులతో సంప్రదింపులు జరిపి ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు టిప్ -లైన్ మరియు సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్చ్ అవగాహన సదస్సు

కాకినాడ, ఫిబ్రవరి 6 (నిజం ప్రతినిధి): కాకినాడ మహిళా పోలీసు స్టేషన్ కు అనుబంధంగా పనిచేస్తున్న మహిళా రక్షక్ పోలీసు బృందం సర్పవరం వద్ద ఉన్న జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్( జెడ్ పి పి హైస్కూల్) నందు ఉన్న 600 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఎవర్నెస్ ప్రోగ్రాం చేయ్యడం జరిగింది . ఈ ప్రోగ్రాం నందు పాల్గొన్న హై స్కూలు అమ్మాయిలకు , అబ్బాయిలకు మహిళా రక్షక్ గురించి వివరిస్తూ, సైబర్ క్రైమ్ గురించి తెలియపరుస్తూ, టిప్-లైన్ కేసుల పట్ల అవగాహన కల్పిస్తూ, సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్ గురించి వివరిస్తూ, విద్యార్థులకు తమ కెరీర్ పట్ల ఉండవలసిన బాధ్యతను తెలియపరుస్తూ వారికి ఎవర్నెస్ ప్రోగ్రాం చేయడం జరిగింది . ప్రోగ్రాం అనంతరం ఎమర్జెన్సీ నెంబర్లు అయిన 112 ,1930, మరియు 9494933233 ఇచ్చి ఏమైనా ఇబ్బందికర



పరిస్థితులు ఉన్న , ఎవరైనా వేధింపులకు గురవుతున్నా పైన



పేర్కొన్ననెంబర్లకు తెలియపరచవలసిందిగా ఎమర్జెన్సీ ఫోన్ నెంబర్లు ఇవ్వడం జరిగింది.

# ప్రయాణికుల భద్రతకే తొలి ప్రాధాన్యత...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 6:- ప్రయాణికుల భద్రతకే ఆర్టీసీ తొలి ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎమ్. శ్రీనివాసరావు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా గురువారం డిపోలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ అవగాహనా కార్యక్రమం జరిగింది. కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కాకినాడ ఆర్టీవో శివారెడ్డి, ఆర్టీవో మెడికల్ ఆఫీసర్ పద్మావతి, ఎంవిఐ హరినాథ్ రెడ్డి, ఏఎంవిఐ సాయి బాబు,డిపో మేనేజర్ ఎం యు వి మనోహర్, అసిస్టెంట్ ఇంజనీర్ కె ప్రభాకర్ రావు, అసిస్టెంట్ మేనేజర్ టీ. బాలకృష్ణ పాల్గొన్నారు. డ్రైవర్లు బస్సులు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ప్రమాదములను అరికట్టకు కావలసిన నైపుణ్యములను వివరించినారు. మరియు యాక్సిడెంట్ అయిన డ్రైవర్ల యొక్క కుటుంబ సభ్యులతో ఫ్యామిలీ కౌన్సెలింగ్ చేసి ఉన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్వో సిహెచ్ వెంకటరాజు, మరియు అధిక సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీగణపతిస్వామి ఆలయంనందు కొబ్బరిచేక్కలు ,బెల్లం ,పటికిబెల్లం , వస్త్రాములకు బహిరంగవేలం



నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఫిబ్రవరి 6 తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో వెంచేయున్న శ్రీ లక్ష్మీగణపతి స్వామి వారి దేవస్థానంకు సంభందించిన కొబ్బరిచేక్కలు,బెల్లం,పటికిబెల్లం, వస్త్రాములకు ది 8/2/25 నుండి ది 7/2/26 వరకు సంవత్సర కాలపరిమితికి 6/2/25తేది గురువారం రోజున స్వామివారి ఆలయంనందు తనిఖీదారు ఆర్ బాలాజిరామ్ ప్రసాద్ (రామచంద్రపురం) సమక్షములో బహిరంగవేలం నిర్వహించారు,ఈ వేలంలో కొబ్బరిచెక్కలకు తోటకూర త్రినాథ కృష్ణ గంగరాజు 4,90,000/ రూపాయలకు,పటికిబెల్లం బెల్లంకు 3,70,000/- రూపాయలకు వెల్లంకి లక్ష్మీరామచంద్రరావు,వస్త్రాములకు 1,17,000/- రూపాయలకు వెల్లంకి లక్ష్మీరామచంద్రరావు హెచ్చుపాట పాడుకున్నారు. ఈసందర్భంగా తనిఖీదారు మాట్లాడుతూ వరుసగా రు 91,000/-, 37,000/-, 9,000/- గతపాట కంటే అధికముగా వచ్చినది అని తెలిపారు

# కార్మిక సంఘాలతో డీసీఎల్ జాయింట్ మీటింగ్

**- ప్రస్తావనకు వచ్చిన జిల్లా కార్మికవర్గ సమస్యలు**

**- స్థానికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 6:-కాకినాడ, శారదా టెంపుల్ : కార్మిక శాఖ రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక కార్మికుల సమస్యలపై కేంద్ర కార్మిక సంఘాలతో డిసిఎల్ పోలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాయింట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమలలో పెరుగుతున్న వలస కార్మికులను ప్రభావాన్ని తగ్గించి స్థానికులకు ఉపాధి కల్పించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే జిల్లాలో భారీ పరిశ్రమలు సైతం కార్మిక చట్టాల నుండి మినహాయించబడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు రెగ్యులర్ ప్రాతిపదికన సేఫ్టీ చెకింగ్ లు చేయాలని కోరారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఈ కాలంలో మూతపడ్డాయని వాటిని ప్రభుత్వమే తెరిపించే ప్రయత్నం చేయడం ద్వారా ఉన్న ఉపాధిని కాపాడాలని కోరారు. జిజిహెచ్ లో పనిచేసే మెస్, శానిటేషన్ కార్మికులకు గత కాంట్రాక్టర్ చెల్లించాల్సిన పీఎఫ్ బకాయిలపై చర్చించారు. ఈ సందర్భంగా డి సి ఎల్ పోలిశెట్టి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అసంఘటిత కార్మికులందరికీ చేత ఈ శ్రమ నమోదు చేయించాలని కార్మిక సంఘాలను కోరారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, తమ పరిధి కాని సమస్యలను ఆయా డిపార్ట్మెంట్ లకు అందజేస్తామని తెలియజేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, వివి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజా కోసం బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

బాపట్ల (నిజం చెపుతాం)ఉమ్మడి గుంటూరు - కృష్ణ జిల్లాల %మీాజ% ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఈరోజు బాపట్ల నియోజకవర్గంలోని బాపట్ల పట్టణంలో,బాపట్ల మండలం నందిరాజుతోట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి ,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి , బాపట్ల మండలం అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు,నందిరాజు తోట గ్రామ పార్టీ అధ్యక్షులు కందుల బాల కోటేశ్వరరావు,మరీదు వెంకటేశ్వర్లు, సబ్బినేని కిషోర్ మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా అధికారులకు ఆదేశాలు

కాకినాడ, ఫిబ్రవరి 6 (నిజం ప్రతినిధి):పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణ అందించేలా బీచ్ ను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ రూరల్ మండలం వాకలపూడి వద్ద ఉన్న బీచ్ ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రెవిన్యూ, పంచాయతీ, జిల్లా పరిషత్, కుడా, జిల్లా పరిషత్, ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. బీచ్ పరిశుభ్రతకు చేపడుతున్న చర్యలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. బీచ్ క్లీనింగ్, భవిష్యత్తులో చేపట్టబోయే నూతన ప్రాజెక్టుల ఏర్పాటు వివరాలు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి బీచ్ కు వచ్చే సందర్శకులకు ఆహ్లాదకరమైన, అనువైన వాతావరణం కల్పించాలన్నారు. బీచ్ పార్క్ కు వచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బీచ్ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పర్యావరణానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేలా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రధానంగా భవిష్యత్తులో బీచ్ పార్క్ ను మరింత అభివృద్ధి చేసేందుకు చేపట్టబోయే నూతన ప్రాజెక్టు అనువైన ప్రదేశాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి



బాబు, కాకినాడ స్మార్ట్ సిటీ, కుడా ఇంజనీరింగ్ అధికారులు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామిడి రవిచంద్ర భౌతిక కాయానికి నివాళులర్పించిన బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల పట్టణం భీమావారిపాలెం లో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి రామిడి రవిచంద్ర గారి భౌతిక కాయనికి పూలమాలతో నివాళులు అర్పించిన బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమం లో టీడీపి నాయకులు శీలం శ్రీనివాస రావు, భీమా కోటేశ్వర రావు జనసేన నాయకులు అంజనీష్ తదితరులు పోల్గొన్నారు

# రిటైర్మెంట్ అంటే ఉద్యోగానికి.. జీవితానికి కాదు....?

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 6:-జెఎన్టియుకె ప్రాంగణంలో గురువారం యూనివర్సిటీ రిటైర్డ్ ఎంప్లాయిస్ (టీచింగ్ %ఢ% నాన్ టీచింగ్) అసోసియేషన్ కార్యాలయంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథిగా ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాధ్ విచ్చేశారు. కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు డా.పి. విజయకుమార్ అధ్యక్షత వహించగా జాయింట్ సెక్రటరీ పి. రామారావు అతిథులకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ. కెవిఎస్. మురళీకృష్ణ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధిలో రిటైర్డ్ ఉద్యోగుల పాత్ర మరువలేనిదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు అందరూ పరస్పరం సహకరించుకుని స్నేహ పూర్వక వాతావరణంలో తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.అనంతరం రిటైర్డ్ అధ్యాపకులను, నాన్ టీచింగ్ ఉద్యోగులను ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్.మురళీకృష్ణ శాలువాతో సత్కరించి వారి సేవలను కొనియాడారు.ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా విందు ఏర్పాటుచేసిన ప్రొ.వి.వి. గంగాధర శాస్త్రిని అధికారులు, టీచింగ్ %ఢ% నాన్ టీచింగ్ రిటైర్డ్ ఉద్యోగులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కారక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డా.జి.రఘురామ్, ఉపాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వరరావు, ట్రెజరర్



ఎం. వీరన్న, సెక్రటరీ సిహెచ్. వెంకట్రావు, జాయింట్ సెక్రటరీ పి. రామారావు, టీచింగ్ %ఢ% నాన్ టీచింగ్ సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూముల ఆక్రమణ పై సమగ్ర విచారణ జరిపించాలి




**- ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేసిన మహిళ పై చర్యలు తీసుకోవాలి.**



పార్వతీపురం, ఫిబ్రవరి 6 ( నిజం చెపుతాం ప్రతినిధి) : టిడిపి నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, బోను చంద్రమౌళి, పట్టణ ప్రెసిడెంట్ రవి కుమార్, వంగపండు త్రినాథరావు, వంగపండు శ్రీనివాసరావు, చంద్రమౌళి ఆధ్వర్యంలో దళిత బాధితుల రైతు లకు అండగా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. పార్వతీపురం మండలం పెదబొండపల్లి, ఎం ఆర్ నగర్ పాంత్రంలో దళిత భూములు చుక్క శ్రీదేవి కబ్జా చేసి దళితులపై కి దాడులకు పాల్పడుతున్నారు అని ఆరోపించారు. రెండు గ్రామాల దళితులు, రజికలు సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెల్లడించారు.గత ప్రభుత్వం లో శ్రీదేవి ఆధీనంలో ఉన్న భూములు దళితులకు చెందినవే అని చెప్పిన అధికారులు వ ట్టి ం చు కో లే ద న్నా ర ు. దళితులంటే లెక్కలేని విధంగా దుర్భ షాలాడుతుందిన్నారు. కేసు లు పెట్టి మానసిక క్షోభ కు గురిచేస్తోంది అన్నారు . గత ప్రభుత్వం లో ఆమె చేసిన భూ అక్రమాలు పై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర ను ఆశ్రయించామన్నారు. ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేసిన మహిళ పై చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ నగర్, పెదబోండపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ చోరీ చేస్తున్న దొంగను పట్టుకున్న ట్రాఫిక్ ఎస్. ఐ గరగారావు..



కాకినాడ జిల్లా సామర్లకోట నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 6:సామర్లకోట బస్ స్టాండ్ కూడలి వద్ద సెల్ ఫోనే చోరీకి పాల్పడుతున్న నేరస్తుడును సామర్లకోట ఎస్. ఐ అడపా గరగారావు గురువారం ఉదయం పట్టుకున్నారు.ప్రయాణికుల జేబుల నుంచి సెల్ ఫోన్ చోరీ చేస్తుండగా సీ.సీ కెమెరాలలో గమనించిన సామర్లకోట ట్రాఫిక్ ఎస్ఐ గరగరావు నేరస్తుడును పట్టుకున్నారు. అతను వద్ద చోరీకి పాల్పడ్డ మరో మూడు సెల్ ఫోన్ లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నేరస్తుడు పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు ప్రాంతానికి చెందిన ప్రేమ్ కుమార్ గా పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి సామర్లకోట పోలీస్ స్టేషన్ కి నేరస్తుడు ప్రేమ్ కుమార్ ని తరలించారు.

## ఆయుర్వేద డాక్టర్ సిద్ధార్థని సన్మానించిన పలువురు ప్రముఖులు



బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల జిల్లా ప్యార్లి గ్రామంలో ఆయుర్వేద డాక్టర్ సిద్ధార్థ ని మర్యాదపురం కలసి సన్మానించిన వీర స్వామి ఫౌండేషన్ అధినేత డాక్టర్ వందనం, మాల మహాసభ జిల్లా అధ్యక్షులు చల్లపల్లి కోటేశ్వరరావు (కోటి మాల) నగరం మండలం చిన్నమట్లపూడి యూత్ నాయకుడు చల్లపల్లి ఏసుబాబు, ఎలమాటి రమేష్ ఈ కార్యక్రమంలో పేర్లి గ్రామస్తులు పాల్గొన్నారు. అనునిత్యం పేద ప్రజలకు అండగా ఉంటూ సహాయం చేసే మంచి మనిషిని సత్కరించడం పట్ల ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు

## ఆక్వా రైతులు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి



బాపట్ల (నిజం చెపుతాం)ఆక్వా రైతులు తమ చెరువులకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని బాపట్ల జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణ కిషోర్ తెలిపారు. గురువారం కర్లపాలెం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆక్వా ఇన్సూరెన్స్ పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆక్వా రైతులు నష్టపోయిన పరిస్థితుల్లో ఇన్సూరెన్స్ వారికి అండగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి మరియు మండలంలోని ఆక్వా రైతులు పలువురు అధికారులు పాల్గొన్నారు

## జగ్గంపేట లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశం

**- పాల్గొన్న జగంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి : గురువారం జగ్గంపేట రాజమండ్రి రోడ్ లో గల పరిణయ ఫంక్షన్ హాల్లో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గం జనసేన, బిజెపి ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, బీజేపీ ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ హాజరయ్యారు.జగ్గంపేట నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు పెందుర్తి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, ఉభయగోదావరి జిల్లాల పట్టబత్తుల ఎమ్మెల్సీ పే రాబత్తుల రాజశేఖర్ హాజరయ్యారు

## జీడికల్ వయా కళ్లెం మరియు సిరిపురం మీదుగా డబుల్ లేన్ బిటి రోడ్డు



జనగాం జిల్లా లింగాలఘణపురం ఫిబ్రవరి 6 (నిజం చెప్తా%శీ):%లింగాలఘణపురం మండల ప్రజానీకానికి, మరి ముఖ్యంగా కళ్లెం, సిరిపురం, జీడికల్, రామచంద్రగూడెం గ్రామాల ప్రజలకు చిరకాల కోరిక అయిన జనగాం జీడికల్ డబుల్ లేన్ బిటి రోడ్డు పనులకు గాను నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో ఏం ర్ ర్ (మెయింటెనెన్స్ రూరల్ రోడ్స్) గ్రాంట్స్ కింద 8 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను.శాసన సభ్యుడిగా ఎన్నికైన అనతి కాలంలోనే లింగాల గణపురం మండలానికి అతిపెద్ద సమస్యగా ఉన్న అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా రైతాంగానికి నీరు అందించడం మరియు రెండో సమస్యగా జనగామ నుంచి జీడికల్ వయా కళ్లెం మరియు సిరిపురం మీదుగా డబుల్ లేన్ బిటి రోడ్డు పనులను మంజూరు చేయించి మండల అభివృద్ధికి తోడ్పడిన పెద్దలు కడియం శ్రీహరి కి మండల ప్రజానిక పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తును అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుజనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అన్నారు.

## అక్రమంగా నిర్మించిన గోడను కూల్చివేసిన తాసిల్దార్ సుచరిత




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 6 (నిజం చెబుతాం)చర్లపల్లి ఇందిరమ్మ గృహకల్ప లో రాత్రికి రాత్రి నిర్మించిన గోడను గేట్లను జెసిబి యంత్రంతో కూల్చి కబ్జాదారుల ఆక్రమణలో ఉన్న సెప్టిక్ ట్యాంకుల స్థలాన్ని కాపాడిన కాప్రా మండల తహసిల్దార్ సుచరిత చిత్రంలో మండల సర్వేయర్ తో పాటు చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి, ఇందిరమ్మ గృహకల్ప వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యమైంది

**- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు,**

**- రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం,**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 6 (నిజం చెబుతాం)సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యమైందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.30 ఏళ్లుగా సాధ్యం కాని వర్గీకరణను సీఎం రేవంత్ రెడ్డి ఏడాదిలోనే పరిష్కారం చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి దళితుల పక్షపాతిగా ఉంటూ వస్తుందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపడం పట్ల హర్షిస్తూ ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.30 సంవత్సరాల మాదిగ జాతి ఆశను ఆకాంక్షను, కలను సాకారం చేస్తూ చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకొని ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపి మాదిగజాతి ఔన్నత్యాన్ని పెంచి జాతి ఆకాంక్షలను నెరవేరుస్తున్న మన బాహుబలి సాహస వీరుడు రేవంత్ రెడ్డి అన్నారు. బిల్లుకు మొదటి నుండి కర్త, కర్మ క్రియ, ప్రధాన భూమిక పోషించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, క్యాబినెట్ మంత్రులందరికి ప్రత్యేకంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ మాదిగ సమాజం, కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల తరపున ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి,మహంకాళి దేవాలయ చైర్మన్ నాచారం గుంటుక కృష్ణ రెడ్డి,సుధాకర్ రెడ్డి, టీపీసీసీ ఎస్ సి సెల్ కోర్డినేటర్ ఎహెఆర్ మోహన్,వసునూరి ప్రకాష్ రెడ్డి,ఎస్ సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,మహిళా అధ్యకురాలు అమరేశ్వరి,డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్,గన్నరం విజయ్ కుమార్, బండారం శ్రీకాంత్ గౌడ్,ఎం రాజేష్, తుమ్మల దేవి రెడ్డి,అన్వార్ పాషా,సల్ల ప్రభాకర్ రెడ్డి,ఆఫ్జాల్ భాయ్,బోడిగే మల్లేష్, చిన్న చంద్రశేఖర్ రెడ్డి,తుమ్మల రాజేందర్ రెడ్డి,అల్వల భాస్కర్,ప్రశాంత్ రెడ్డి,జనగాం రామకృష్ణ,నవీన్ కుమార్,గండు భాస్కర్ రెడ్డి,మోహన్ నాయక్, వెంకటేష్ సేటు, నవీన్ యాదవ్, కుమార్, రాంచేందర్, నాగూర్ బాషా, పీరంబీ, మల్లికార్జున్, సందీప్ భూషణ్, సందీప్,పంతులూరి భాస్కర్,ఎస్ సి సెల్ పస్తం శ్రీరాములు, తూర్పటి జంగయ్య, పస్తం శ్రవణ్, జలీల్ పాషా,నూతలకంటి రాజు గారు,దేవాలయ ధర్మకర్త పూర్ణిమ గారు,బొల్లం నరేష్,చిల్కా నరేష్,సుజాత ఏర్పుల బాలరాజ్, అబ్రహం, చందు నాయక్ మునీర్ రాజశేఖర్ కృష్ణా రెడ్డి,రజియా సుల్తానా అజీమ్,గద్ద క్రాంతి,బండారం రఘు శ్రీనివాస్ రెడ్డి, షర్ఫుద్దీన్, షాహిద్, జాఫర్,గణేష్ నాయక్, వాసు నాయక్, డివిజన్ జనరల్ సెక్రెటరీ ధర్మేంద్ర నాయక్, చింతల బాబు గారు, విశాల్ కుమార్, శంకర్, జావిద్, షబ్బీర్,అర్జున్, కృష్ణ,రాఘవేంద్ర ప్రసాద్, సాయి కిరణ్, ధర్మరాజు, మహేందర్ కొంపల్లి బాలరాజ్, మహేందర్, కిరణ్ రాజేష్,గణేష్ శంకర్ భరత్,డేవిడ్, రమేష్, గీత బండారు జ్యోతి పంతులూరి భాస్కర్, ఇతరులు పాల్గొన్నారు

# గాంధీ భవన్‌కి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్

**- కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చూపిన వివక్షకు నిరసనగా.**

**- యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను ఛిబ్ ఆదేశాల మేరకు...**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 6 (నిజం చెబుతాం)నేడు గాంధీ భవన్ లో మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం యువజన అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తున్న మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా ఆయన మాట్లాడుతూ.ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దొంగ హామీ ఇచ్చి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్. నేడు దేశ యువతను మత్తుకు బానిసలుగా చేస్తూ.నిరుద్యోగులకు టోపీ పెడుతున్నారని మోడీ సర్కార్ పై మండిపడ్డారు, అదేవిధంగా పార్లమెంట్లో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టి పక్క రాష్ట్రాలకు నిధులు ఇచ్చి తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపడం బాధాకరమని అన్నారు.తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్న బిజెపి ఎంపీలు ఉన్నా కూడా తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం చిల్లి గవ్వ కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు రాష్ట్రానికి నిధులు తీసుకురాలేని కేంద్ర మంత్రులు బిజెపి ఎంపీలు పదవిలో ఉండి కూడా దండగే అన్నారు కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రంపై చూపిన వివక్షకు కేంద్ర మంత్రులు బిజెపి ఎంపీలు స్పందించక పోతే హైదరాబాద్ రోడ్లమీద తిరగనీయకుండా ఎక్కడికక్కడ యువజన కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటారని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు, రాష్ట్ర కార్యదర్శులు, హైదరాబాద్, ఖైరతాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గ మండల అధ్యక్షులు పూర్తి కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి కులగణన సర్వే మొత్తం తప్పుల తడక. బిజెపి పట్టణ అధ్యక్షుడు పోశల్ వినోద్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06 ( నిజం న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బిసికుల గణన సర్వే మొత్తం తప్పుల తడకగా ఉందని బీజేపీ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో కుల గణన సర్వే పై పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, కేంద్ర ప్రభుత్వం సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో బీసీ కులాల శాతం పూర్తిగా తగ్గించి తప్పుడు లెక్క చూపుతుందని గత ప్రభుత్వం లో సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ లు 53 శాతం ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుల గణన సర్వేలో 42 శాతం ఉన్నట్లు తప్పుడు లెక్కలు చెబుతున్నారు. పది సంవత్సరాల్లో జనాభా పెరుగుతుంది కానీ తగ్గదు అలాంటిది బీసీ కుల జనాభా దాదాపు పది శాతం తగ్గినట్లు లెక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు ఇతర కులాలను బీసీలో చేర్చి ఎక్కువ చూపడం బీసీ లకు అన్యాయం చేయాలని చూస్తే చూస్తూ ఎవరు కుర్చొరని కాంగ్రెస్ కు బీసీ కులాలు గుణపాఠం చెప్తారని వారు తెలిపారు. కుల గణన కు బీజేపీ వ్యతిరేకం కాదు కాని తప్పుడు లెక్కతో తక్కువ చూపడం వ్యతిరేకం అన్నారు. కులాలను విడగొట్టడం చిల్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చేపట్టిన కుల గణన సర్వే వెనక కుట్ర దాగుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో మొత్తం మీద క్రిస్టియన్ లు లేనట్లు చూపుతూ వారిని ఎస్సీ కులాలతో కలిపినారనీ మరి క్రిస్టియన్ లు లేనప్పుడు చర్చి లు ఎందుకు వాటిని ప్రభుత్వ పరం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కుల గణన సర్వేలో మెజార్టీ గా ఉన్న కులాలు ముదిరాజ్ ల తర్వాత యాదవ్ లు, గౌడ్ ల ను జనాభా తక్కువ చూపడం ముదిరాజ్ లు బీసీ డి నుండి ఏ లోని మార్చాలని, కుర్వ యాదవ్ లు ఎస్సీ రిజర్వేషన్ లు కల్పించాలని చేస్తున్న తరుణంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిక్కుల్లో పడుతున్న బావనతో అట్టి కులాలను తప్పుడు లెక్కలతో తక్కువ చూపుతూ తప్పించుకుంటుందని వాపోయారు. బీసీ కమిషన్ కూడా కుల గణన సర్వే ను తప్పు పట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీసీ లకు అన్యాయం చేస్తే బీసీ కులాలంత ఏకమై ప్రభుత్వం పై పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య సత్య నారాయణ, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు..

**- ఏఎస్ఐ. ఆంజనేయులు.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06 ( నిజం న్యూస్)జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఏఎస్ఐ. ఆంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ కూడలి దగ్గర పట్టణ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ లు నిర్వహించారు. పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి 11 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది అని ఏఎస్ఐ. ఆంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ. ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది



**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06 (నిజం న్యూస్)నారాయణపేట జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ లో ఏఎస్ఐ. గా విధులు నిర్వర్తిస్తున్న భువనయ్య ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ని క్యాంప్ కార్యాలయంలో పులాబొకే అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ భువనయ్యకు టూ స్టార్స్ తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది అని విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మరింత ఉత్సాహంగా పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు.

## బర్డ్ ఫ్లూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

– జిల్లా పశు సంవర్ధఖ శాఖ సంచాలకులు డా వసంత కుమారి

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి తుక్కా రెడ్డి పిబ్రవరి 06 (నిజం చెపుతాం ) నారాయణ ఖేడ్ నియోజకవర్గం మూడు రాష్ట్రలకు సరిహద్దు ప్రాంతం కాబట్టి ఇటీవల పొరుగు రాష్ట్రం మహారాస్ట్రాలో కోళ్లలో బర్డ్ ఫ్లూవ్యాధి నిర్ధారణ కావడం తో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ అప్రమత్తం అయింది. ఈ సందర్భంగా నారాయణ ఖేడ్. జాహిరా బాద్ ప్రాంతాలు సరిహద్దు లో ఉన్న కారణం చేత వైద్య శిబ్బంది అప్రమత్తం గా ఉండాలని జిల్లా వైద్యాదికారి వసంత కుమారి అన్నారు. గురువారం నాడు ఆమె నారాయణ నియోజకవర్గం వర్గం లోని గూడూరు. తొరనల్. పరిధిలోని కోళ్ల పారాలను సందర్శించారు. యజమానులకు అవగహన కల్పించారు. అనంతరం నారాయణ ఖేడ్ లోని ప్రాంతీయ పశు వైద్యశాలలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నారాయణ ఖేడ్ పశు వైద్యాదికారి డా నేతాజీ తో పాటు కంగ్టి. కల్హ ర్. సిర్గాపూర్. నాగల్ గిద్ద. మండలాల వైద్యాది కారులు. సహయకులు. సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్ర స్కూల్ ముందు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆందోళన

### - విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు

షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 6 షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో శాస్త్ర స్కూల్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థి నీరజ్ ఆత్మహత్య సంఘటనను నిరసిస్తూ అఖిలభారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్), ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని, విద్యార్థి కుటుంబానికి న్యాయం జరగాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ లు డిమాండ్ చేశారు. వేలకు వేలు ఫీజులు తీసుకొని విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటు విద్యార్థుల శవాలను ఇంటికి పంపిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా తక్షణమే శాస్త్ర స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల ముందు ఆందోళన చేపట్టిన విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల గేట్లు మూసి ఉండగా గోడలపై నుండి దూకి లోపలికి ప్రవేశించారు. దీంతో సిఐ విజయ్ కుమార్ తదితర సిబ్బంది ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, సహాయ కార్యదర్శి ఆకాష్ సాయి, నరేష్, ఆమేర్ ఆకాష్ చౌహాన్, ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ పట్టణ నాయకులు సుమేర్, శివ, సాగర్ తదితరులు పాల్గొన్నారు..



## ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యను కలిసి సన్మానించిన అధికార ప్రతినిధి పోతగాని గోపాల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఫిబ్రవరి 6 (నిజం చెబుతాం)ఉమ్మడి కరీంనగర్ – నిజామాబాద్ – అదిలాబాద్ – మెదక్ నియోజకవర్గ బిజెపి బలపరచిన టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య కరీంనగర్ లో జరిగిన నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ .ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళితమోర్చ నాయకులు గంధమల్ల గోపి



## స్వతంత్ర సమరయోధుడు శ్రీ. ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ జయంతి సందర్భంగా విద్యార్థులకునోట్బుక్స్, ప్యాడ్ పంపిణీ

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ ఫిబ్రవరి 6( నిజం చెబుతాం న్యూస్ )కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్పేట్ మదర్సా దారుల్ ఉలూమ్ హబీబునిస విద్యార్థులకు స్వతంత్ర సమరయోధులు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ జయంతి సందర్భంగా ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ మొహమ్మద్ బషీరుద్దీన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, ప్యాడ్ , పెన్సిల్స్, మరియు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది, మహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ సరిహద్దు గాంధీ అని ప్రసిద్ధి చెందిన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ 1890 ఫిబ్రవరి 6న ప్రస్తుత పాకిస్తాన్లోని ఉత్మాన్ లో జన్మించారు చిన్నప్పటి నుంచి ఖాన్ భారతీయుల లో విద్యా మరియు అక్షరాస్యతను మెరుగుపరిచే ప్రయత్నాలలో పాల్గొన్నారు 20 సంవత్సరాల వయసులో ఇతను అనేక పాఠశాలలో మొదటి దాన్ని స్థాపించారు, భారత స్వతంత్ర ఉద్యమంలో చురుకైన సభ్యుడు రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో తన యాత్రనుప్రారంభించి మహాత్మా గాంధీని కలిశారు అతని క్రియశీలత ఫలితంగా 1920 మరియు 1947 మధ్య అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారు మరియు హింసించబడ్డారు,1921 లో వాయువ్య సరిహద్దు ప్రావిన్స్ లోని జిల్లా ఖిలాఫత్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు 1929 లో ఆయన అహింసాయుత ఖుదాయి కిద్మద్ గార్ ( భగవత్ సేవకులు ) ఎర్ర చొక్కా ఉద్యమాన్ని ప్రారంభించారు ఈ ఉద్యమం 1947లో దేశ విభజన వరకు కాంగ్రెస్ పార్టీకి సహాయపడింది రాజ్యాంగ నిర్మాణంలో సహకారం ఖాన్ కాంగ్రెస్ పార్టీ టికెట్ పై నార్త్ వెస్ట్ ఫ్రోన్ టీమర్ ప్రావిన్స్ నుండి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు అతను సలహా కమిటీ సభ్యుడు, అని అన్నారు ఖాన్ విభజనకు తీవ్రంగా వ్యతిరేకించారు అహింసా, ఆదర్శని కొనసాగించారు పాకిస్తాన్లో ఆయన క్రియాశీలత ఫలితంగా 17 సంవత్సరాల పాటు పదేపదే జైలు శిక్ష అనుభవించారు తర్వాత ఆయన సరిహద్దు దాటి అఫ్గానిస్థాన్ లోనికి ప్రవేశించి అక్కడ 1972 వరకు ప్రవాసంలో నివసించారు 1987 భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారత తరత్నను పొందిన మొదటి భారత యాతర వ్యక్తి అయ్యాడు అని పేర్కొన్నారు ఆయన ముఖ్యమైన



రచనలలో ఆయన ఆత్మకథ మై లైఫ్ అండ్ స్ట్రగుల్, ఆటో బయోగ్రఫీ ఆఫ్ బాద్ షా ఖాన్, మరియు ఐడియాస్ ఆఫ్ ఏ నేషన్ ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ ఉద్దీన్, సయ్యద్ నవాజ్ అలీ, ఉపాధ్యాయులు సలావుద్దీన్, జానీ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్తు మరమ్మతు సందర్బంగా సరఫరా లో అంతరాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 6 (నిజం చెబుతాం)శుక్రవారం విద్యుత్తు మరమ్మత్తుల సందర్భంగా 11 కెవి నుండి వెలువడు 33/11 కెవి వీధి నెంబర్ 8 ఎస్ ఎస్ ఉదయం 10:30 గంటల నుండి ఒకటిన్నర గంటల వరకు వసంత విహార కాలనీ లేన్ నెంబర్ వన్ నుండి 12 వరకు 11 కెవి గ్రీన్ హిల్స్ 33/11 కె.వి వీధి నెంబర్ 8 ఎస్సీ ఎస్ మధ్యాహ్నాము రెండున్నర గంటల నుండి నాలుగున్నర గంటల వరకు గ్రీవెన్స్ కాలనీ వివి నగర్ స్నేహ నగర్ వసంత విహార కాలనీ లేని నెంబర్ 13 నుండి 14 వరకు బృందావన్ కాలనీ 11 కేవీ ఐ ఎస్ ఐ ఫీడర్ వీధి నెంబర్ 8 ఎస్ ఎస్ నుండి సాయంత్రం నాలుగు గంటల నుండి నాలుగున్నర గంటల వరకు వివి నగర్ బృందావన్ కాలనీ ఏరియాలలో విద్యుత్ సప్లై లో అంతరాయం కలగని ఉందని తెలియజేశారు,

## ఆగమ్మ మెమోరియల్ స్టేట్మెంట్ 2025 వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 6 (నిజం చెబుతాం)గురువారం జవహర్ లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలలో 6వ ఆగమ్మ మెమోరియల్ స్పోర్ట్ మీట్ స్పోర్ట్ 2025 వేడుకలు ముఖ్య అతిథి హనుమంత్ రావు (ఎంపీ) తాడూరు శ్రీనివాస్ (ఎంబిసి చైర్మన్), చేతన్ హరీష్ ( హబ్సిగూడ కార్పొరేటర్) గిరి వర్ధన్ (బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), యశ్వంత్, హన్మంతరావు తాడూరి శ్రీనివాస్ చేతన హరీష్ గిరిధర్ గౌడ్ లక్ష్మణ్ శ్రీకాంత్ గౌడ్ వెంకట్రాజ్ ఉపేంద్ర యశ్వంత్ పిస్రీ శంకర్ పి హన్మంతరావు ఆవుల సుధాకర్ దారం వెంకట్ రాజదాసుదర్శన్ రెడ్డి గౌడ్ తదితరులు పాల్గొన్నారు




## దశాబ్దాల కళ నెరవేరిన వేళ

### - మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య..

మాడ్గుల ఫిబ్రవరి 06 (నిజం చెపుతాం): ఎన్నో యేండ్ల నుంచి ఎస్సీ వర్గీకరణకు నోచుకోని ఉప కులాలు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు చేసిన తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం అర్షదయకమని మాడ్గుల మండల మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య మాడ్గుల మండల రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కార్యకర్తలు,నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఇండ్ల మధ్యలో ఉన్న బావిని పూడ్చాలని గ్రామస్తుల వేడుకోలు

మాడ్గుల ఫిబ్రవరి 06( నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని పాత బ్రాహ్మణ పల్లి గ్రామంలోని ఎర్రగడ్డ ఎస్సీ కాలనీలో ఇండ్ల మధ్యలో ప్రమాదకరంగా ఉన్న బావిని పూడ్చాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను వేడుకొన్నారు.ఇండ్ల మధ్యలో ప్రమాదకరంగా ఉన్న బావిని పూడ్చాలని గ్రామస్తులు కొన్ని యేండ్ల నుంచి సంబంధిత అధికారులను వేడుకున్న ప్రయోజనం లేదని వాపోయారు.ఈ విషయంపై మండల స్థాయి సంబంధిత అధికారులు తక్షణమే చొరవ చూపి ప్రమాదకరంగా ఉన్న బావిని పూడ్చి కాలనీ ప్రజల సమస్యను తీర్చాలని కాలనీవాసులు సంబంధిత అధికారులను వేడుకొన్నారు.



## ఈనెల 10న మంత్రి సీతక్క పర్యటన

### - మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి...

మాడ్గుల ఫిబ్రవరి 06 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని ఇర్విన్, కొల్కులపల్లి,అందుగుల గ్రామాలలో ఈ నెల10న పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పర్యటిస్తున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టి కిషన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇర్విన్ లో 3 కోట్ల 35 లక్షల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన,అందుగులలో 4 కోట్ల 10 లక్షల అభివృద్ధి పనుల శంకుస్థాపన, కొల్కులపల్లిలో 1కోటి 15 లక్షల అభివృద్ధి పనులను మంత్రి సీతక్క కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి లతో కలిసి వివిధ అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలోని ఈ మూడు గ్రామాలలో జరిగే అభివృద్ధి పనుల కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా వస్తున్న మంత్రి సీతక్క పర్యటనను మండల కాంగ్రెస్ నాయకులు, పార్టీ అభిమానులు,పార్టీ అనుబంధ సంఘాలు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## అంబర్ పెట్ డివిజన్ ప్రేమ్ నగర్ లో పర్యటించిన లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్పేట్: జనవరి06( నిజం చెబుతాం)ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్ నగర్ లోని ఓల్డ్ ఏజ్ హోం లైన్ లో పర్యటించి స్థానికంగా నల్ల నీరు తక్కువ ప్రెషర్ తో వస్తుందని సరిపడా నల్ల నీరు రావడంలేదని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా సమస్యని పరిశీలించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే సమస్యని పరిష్కరించవలసిందిగా తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు మధు పార్వతి చిట్టక్క మంగమ్మ కమలమ్మ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.



## తల్లి కొడుకు ఇద్దరూ అదృశ్యం



కోటగిరి ఫిబ్రవరి 6 (నిజం చెపుతాం) : నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలో తల్లి కొడుకు అదృశ్యం అయినా ఘటన ఎక్లాస్పూర్ గ్రామం లో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం ఎక్లాస్పూర్ గ్రామనికి చెందిన బండారి సుజాత(24) అనే మాటలు రాని మహిళా తన ఏడాదిన్నర కొడుకు అద్విత్ ను తీసుకోని బుధువారం రోజు ఉదయం ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్ళిపోయిదని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఆయన అన్నారు. ఆచూకీ తెలిసిన వారు కోటగిరి ఎస్ఐ 8712659878 రుద్రూర్ సిఐ 8712659875 నెంబర్ లకు సమాచారం అందించవలసిందిగా కోరారు.

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన బిఆర్ఎస్ మండల నాయకులు

లోకేశ్వరం, ఫిబ్రవరి 6 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని రాజురా మాజీ ఎంపిటిసి పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ ఆరోగ్యంతో బాధపడుతున్నారని అలాగే పుస్పూర్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సాయ రెడ్డికి హైదరాబాద్ లో ఆపరేషనై ఇటీవల ఇంటికి వచ్చిన తర్వాత విషయం తెలుసుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బి ఆర్ ఎస్ ముధోల్ నియోజకవర్గం సమన్వయ సభ్యులు లోలం శ్యామ్ సుందర్ బి ఆర్ఎస్ మండల నాయకులతో వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు భోజన్న, బి ఆర్ ఎస్ యువ నాయకులు అనీల్,సుధాకర్,ఉన్నారు.





## టోలిచౌకిలో కూల్చివేతలు...

గండిపేట్, ఫిబ్రవరి 6 (నిజం చెపుతాం): అక్రమ నిర్మాణాలను సహించేది లేదని జిహెచ్ఎంసి సర్కిల్ 13 టౌన్ ప్లానింగ్ సెక్షన్ ప్రకాష్ హెచ్చరించారు. గురువారం టోలిచౌకి పరిధిలోని హాకీంపేట ప్రాంతంలో అక్రమ నిర్మాణాలతో పాటు టోలిచౌకి హకింపేట రోడ్డుపై అక్రమ నిర్మాణాలను కూడా జెసిపితో తొలగించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి ప్రకాష్ మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్ చేస్తామని అవసరమనుకుంటే కేసులు కూడా నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కూల్చివేతలలో జిహెచ్ఎంసి సిబ్బందితోపాటు పోలీసులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా బిక్షం ఏకగ్రీవ ఎన్నిక



గరిడేపల్లి ఫిబ్రవరి 6 (నిజం చెపుతాం) గరిడేపల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా గుడుగుంట్ల బిక్షంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రమైనలో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కడారు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి సంద్ర శివ అధ్యక్షతన కమిటీని విస్తరించారు. కోశాధికారిగా గణపురం విజయ్, సహాయ కార్యదర్శిగా కుర్ర గోపిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గుడుగుంట్ల బిక్షం మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విశ్లేషణాత్మకమైన కథనాలు ప్రజలకు అందించి, సమాజ అభ్యున్నతికి ప్రజల శ్రేయస్సు కోసం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీయడంలో మన జర్నలిస్టులు ముందుండాలన్నారు. ఎన్నికకు సహకరించిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కుక్కడపు గురవయ్య, తాటికొండ లక్ష్మణ్, కొంపెల్లి కృష్ణారావు, చాగంటి వీరయ్య, త్రిపురం లక్ష్మారెడ్డి, మన్నెం రామ్ రెడ్డి, లక్కమల్ల ఉపేందర్, పెండెం సుందరయ్య, అబ్దుల్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



గరిడేపల్లి ఫిబ్రవరి 6(నిజం చెపుతాం) గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పాత్రలలో విద్యార్థులు అద్భుతంగా ప్రతిభను కనపరిచారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ , హెచ్.ఎం పి.ఛత్రునాయక్, రవీందర్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులను, ప్రజా ప్రతినిధులు గా గెలిపించండి

**- సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు**



గరిడేపల్లి ఫిబ్రవరి 6(నిజం చెపుతాం) ప్రజల మధ్యన ఉండి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న సిపిఐ పార్టీ కార్యకర్తలను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో, ప్రజా ప్రతినిధులు గా గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు. గురువారం రోజు గడేపల్లి మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఓట్ల కోసం సీట్ల కోసం కాకుండా,ప్రజల సమస్యలపై పోరాటం చేసి వాటి పరిష్కారం కోసం పనిచేసేది సిపిఐ పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నిస్వార్థంగా పనిచేసే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను ఎంపీటీసీలుగా, సర్పంచులు గా గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, కుందూరు వెంకట్ రెడ్డి పంగా సైదులు తదితరులు పాల్గొన్నారు.

# 8 నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభం

హుజూర్ నగర్ ఫిబ్రవరి 6 నిజం చెపుతాం న్యూస్స్థానిక శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యే శుభ సమయం వచ్చేసింది. శనివారం నుండి నాలుగు రోజులపాటు అధ్యయనోత్సవాలు, 11వ తేదీ నుండి వారం రోజులు వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు రంగం సిద్ధమైంది. వరుసగా 11 రోజులు పాటు ఈ వేడుకలు కొనసాగను న్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగులతో, మామిడి, పూల తోరణాలతో సాంప్రదాయబద్ధంగా, వేడుకలను ఘనంగా జరిపేందుకు సన్నాహాలు పూర్తి చేశామని ఈ.వో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. 11 నుండి 16 వరకు బ్రహ్మోత్సవాలుహుజూర్నగర్ పట్టణానికి సమీపంలో ఫణిగిరి గట్టుపై, కొండ గుహల్లో స్వయం వ్యక్తంగా నిలిచి భక్తుల పూజలు అందుకుంటున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణోత్సవాలు ఈ నెల 11 నుండి 16 వరకు జరగనున్నాయి. 11వ తేదీన స్వామి గారు గట్టుపైకి వేంచేస్తారు. ధ్వజారోహణం, సంతానార్థులకి గరుడ ముద్దను దంపతులకు అందించడం జరుగుతుంది. అదే రాత్రి వేళ విశ్వక్సేన ఆరాధన, ఆలయ శుద్ధి చేస్తారు. రాత్రి వేళ అంకురార్పణ, ధ్వజారోహణం దేవతాహ్వానం జరుగుతుంది. 12వ తేదీ రాత్రి 108 దివిటీలతో ఎదుర్కోలు ఉత్సవం నేత్ర పర్వంగా నిర్వహిస్తారు. గట్టు కింద కళా వేదిక పై తెలంగాణ రంగస్థల కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ మరియు కళాకారులచే డాన్స్ బేబీ డాన్స్ నిర్వహించబడును. రాత్రి 12 గంటలకు స్వామి వారు పెద్ద గరుడ వాహనంపై, అమ్మవారు గజవాహనపై ఎదుర్కోలు ఉత్సవం కన్నుల పండగగా జరుగుతుంది. తదనంతరం కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా అర్చక, యాగ్నిక స్వాములు నిర్వహిస్తారు. 13వ తేదీ శ్రీ సీతారామచంద్రస్వామి అన్నదాన కమిటీ వారికి అన్నదానము. గీతా గోవిందం, అన్నమయ్య భజన మండలి వారిచే భక్తి రస కీర్తనలతో భజన కార్యక్రమం నిర్వహిస్తారు. 14వ తేదీ సప్తస్వర శ్రీనివాస భజన మండలి వారి సాంప్రదాయ భజన కీర్తనలతో కార్యక్రమం జరుగుతుంది. చక్ర పెరుమాళ్ళు పల్లకిలో వేంచేసి గట్టు పైనుంచి నగరానికి వేంచేసి చక్రస్నానం, సదస్యం మొదలగు వైదిక కార్యక్రమాలను అర్చకులు నిర్వహిస్తారు. 15వ తేదీ గట్టు పైనుంచి నగరానికి స్వామివారు మేళతాళాలతో భాజా భజంత్రీలతో వేంచేస్తారు. 16వ తేదీ వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో రైతు మహిళా భక్తులచే నిర్మించబడిన అద్దాల మండపంలో ఊంజల సేవ నిర్వహిస్తారు. ఇట్టి కార్యక్రమంలో స్థానా చార్యుల కుటుంబ సభ్యులు, కళాకారులు సాంప్రదాయ కీర్తనలతో, అన్నమయ్య, రామదాసు, పాటలతో పవళింపు సేవతో ఉత్సవాలు ముగుస్తాయి. ఇట్టి కార్యక్రమంలో ఈ వో గుజ్జుల కొండారెడ్డి, స్టానాచార్యులు, అర్చకులు, దేవాలయ అభివృద్ధి సమితి సభ్యులు,సప్తస్వర, అన్నమయ్య, గీతా గోవిందం భజన మండల సభ్యులు, విశేషంగా మహిళలు పాల్గొన్నారు



# పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమైనది

**- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జూలకంటి రంగారెడ్డి.**

పాలకవీడు ఫిబ్రవరి,6( నిజం చెపుతాం న్యూస్):పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైనదని.కాకులను కొట్టి గద్దలకు పెట్టిన చందంగా ఉందని, పేదలకు ఇస్తున్న సబ్సిడీలకు కోతలు పెట్టి, కార్పొరేట్ శక్తులకు సబ్సిడీలు ఇచ్చే విధంగా ఉందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. వ్యవసాయ రంగానికి పదివేల కోట్ల కోతలు, ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ పెంచకపోవడం, ప్రైవేటీకరణకు పెద్దపీట వేశారని, మహిళలకు, పేదల అభివృద్ధికి బడ్జెట్లో కేటాయింపులు లేవని మండిపడ్డారు. ఒక కోటి 85 లక్షల కోట్ల అప్పులు చేసి, పెద్ద ఎత్తున వడ్డీల భారం మోపుతూ, ప్రజలపై పన్నుల మీద పన్నులు వేస్తూ సంపన్నులు, కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తుందని బిజెపి ప్రభుత్వంపై మండిపడ్డారు. పేదలకు నివాస గృహాలు లేవు, విద్య, వైద్య సౌకర్యాలు లేవు, ఉపాధి అవకాశాలు లేక కూలీలు గ్రామాల నుండి పట్టణాలకు వలసలు పోతున్నారు, రైతుల ఆత్మహత్యలు రోజురోజుకీ పెరుగుతున్నా మోడీకి పట్టవని ఎద్దేవా చేశారు. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం దాటినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదని ఘాటుగా విమర్శించారు. పేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకం, రైతు భరోసా, రేషన్ కార్డులు, పోడు భూములకు పట్టాలు, నిరుద్యోగ కల్పన, తదితర అనేక హామీలను ఎక్కడ పూర్తిగా అమలు చేయలేకపోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, పాలకవర్గం హామీలను అమలు చేయడానికి ప్రభుత్వానికి ఆదాయం లేదంటున్నారు, ఆ విషయం ప్రజలకు హామీలు ఇచ్చేటప్పుడు తెలువదా అని ప్రశ్నించారు. ఈనెల 10వ తారీఖున ఇందిరాపార్క్ వద్ద ప్రజా సంఘాలతో పెద్ద ఎత్తున మహా ధర్నా చేపడుతున్నామని, దాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన స్పష్టం చేశారు. ( మీసాల కాశయ్య ఆశయ సాధనకు కృషి – కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుంది – స్థూపాన్ని ఆవిష్కరించిన రంగన్న)ు సమాజంలో అందరి కోసం ఎర్రజెండా పని చేస్తే, కొందరి కోసమే ఇతర పార్టీలు పనిచేస్తాయని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగన్న అన్నారు. ఇటీవల మరణించిన పాలకీడు మండల మాజీ సర్పంచ్ ( సిపిఎం) మీసాల కాశయ్య స్మారక స్థూపాన్ని ఆయన గురువారం కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మిర్యాలగూడ ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో, మీసాల కాశయ్య సర్పంచిగా పనిచేశారని తెలిపారు. సర్పంచిగా గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ, తన వంతుగా పార్టీ ఎదుగుదలకు కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన అనారోగ్యంతో చిన్న వయసులోనే మరణించడం తనను బాధించిందని, ఆయన లేని లోటు కుటుంబానికి, స్థానికంగా పార్టీకి పూడ్చలేనిది అన్నారు.



పార్టీ స్థానిక నాయకత్వం సహకారంతో స్థూపాన్ని నిర్మించడం పట్ల కుటుంబాన్ని అభినందించారు. కాశయ్య పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేశారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం పనిచేయాలని స్థానిక నాయకత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మట్టేష్, మాజీ సర్పంచి గుర్రం ధన మూర్తి, రాఘవరెడ్డి, మండల కమిటీ సభ్యులు దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి, మల్లారెడ్డి, యేసు రత్నం, ఆర్లపూడి వీరభద్రం, నాయకులు ఎల్లయ్య, రామిరెడ్డి, కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుల గణన దేశ చరిత్ర లోనే చారిత్రాత్మక

హుజూర్ నగర్ ఫిబ్రవరి 6 నిజం చెపుతాం న్యూస్ సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనేసాధ్యం బీ.సీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు అమలుకు మంత్రి ఉత్తమ్ కృషి ప్రియతమా నాయకుల చిత్రపటాల కుపాలాభిషేకం చేసిన నాయకులుపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ఆచరణను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపిస్తుందని భవిష్యత్తులో రాష్ట్ర వనరులనుసంపదనుకుల గణన సర్వే ప్రకారంఅందించవచ్చునని మరియు రాజకీయ,ఆర్థిక,ఉద్యోగ అవకాశాలనుఈ కులగుణంకాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా అన్నారు కార్యక్రమం కాంగ్రెస్ పార్టీపట్టణ బీసీ కమిటీ అధ్యక్షులు పుప్పాల రవికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది తెలంగాణప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో పారదర్శకంగా బీసీల కులగణన నిర్వహించి అసెంబ్లీలోకులగణన జాబితాను ప్రజలముందు ఉంచే ప్రక్రియలో కీలక పాత్ర పోషించటంలో మన స్థానిక శాసనసభ్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డ చేసిన కృషి అభినందనీయమని మన అందరికీ మరియు రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల అందరికీ గర్వకారణం ఆని అన్నారు బీసీ కుల గణన ప్రక్రియను విజయవంతం చేసినందుకు మన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీముఖ్యమంత్రి. ఏ రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,ఇరిగేషన్, పౌరసరపాలన శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులుపొన్నం ప్రభాకర్ దామోదర రాజనర్సింహ సీతక్కచిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో పాలాభిషేక కార్యక్రమం నిర్వహించటం జరిగిందిఈ కార్యక్రమంలో లికాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం నాయకులు తన్నీరు మల్లికార్జున్ జక్కుల మల్లయ్య,సమ్మెట సుబ్బరాజు, చిట్యాల అమర్నాథ్ రెడ్డి,జక్కుల నరేందర్, తేజావత్ రాజా,కారింగుల వెంకటేశ్వర్లు కొల్లపూడి యోహాన్,మొదల సైదులు, తెప్పని యలమంద,జక్కుల



శ%శీ%బయ్య,కంకణాల పుల్లయ్య,బోడ్డు గోవిందరావు, బెల్లంకొండ శీను, పెద్దబ్బాయి, షేక్ ముస్తఫా,కందుల వెంకటేశ్వర్లు,గంజి శివ, క్రాంతి కుమార్,యూసుఫ్,రాయల వెంకటేశ్వర్లు,పాలకూరి లాలు,చెనగాని బాల కృష్ణ.తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు

## సేవాలాల్ మహారాజ్ జయంతికి సాధారణ సెలవు దినంగా ప్రకటించాలి

**- సేవాలాల్ సేన జిల్లా నాయకులు పూర్ణా నాయక్**



తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 6 నిజం చెపుతాంఈ నెల 15తారీఖున జరగనున్న గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి ఐచ్చిక సెలవు దినం కాకుండా సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా నాయకులు పూర్ణా నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. సేవాలాల్ జయంతికి జిల్లాకు పది లక్షలు కేటాయించిందని అలా కాకుండా జిల్లాకు కోటి రూపాయల నిధులను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం నియోజకవర్గ కేంద్రంలోనే ఉత్సవాలు జరుపుకోవడం కాకుండా మండల కేంద్రాల్లో కూడా జరుపుకునే విధంగా నిధులు కేటాయించాలన్నారు.గత సంవత్సరం జయంతికి పెండింగ్ లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సారి జయంతికి మరో వారం రోజులు ఉన్నప్పటికీ ఇప్పటికి నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు కేటాయించి గిరిజన పండుగ ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పలకల పంపిణీ

తుంగతుర్తి ఫిబ్రవరి 6 నిజం చెపుతాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటిలో కీర్తిశేషులు సుదగాని కనకయ్య పదవ వర్ధంతి సందర్భంగా సుధగాని రాజయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు చిత్తలూరివెంకటరామనర్సమ్మ ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వారి అన్న వదిన. వారి జ్ఞాపకార్థంగా 20,000/- వేల రూపాయల విలువచేసే నోటు పుస్తకాలు పలకలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాధికారి శ్రీ బోయినిలింగయ్య వెంపటి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మేడబోయిన శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకుపంపిణీ చేశారు.. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బోయిని లింగయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అదిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వల మవుతుందని,దాతలు ఇస్తున్న సహాయాన్ని,సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.. పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు.. మెడబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం మంచి పరిణామం



అన్నారు...సుదగానిరాజయ్య .. మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన సోదరుని వర్ధంతి సందర్భంగా.. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్తులో కూడా పాఠశాల విద్యాభివృద్ధి కోసం. తోడ్పాటునందిస్తామని, ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం రోజు విద్యార్థులకు బహుమతులు అందిస్తామనిఅన్నారు.. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య మల్లెపాక రవీందర్ గట్టు మాధవి, బండారుభవాని, నిమ్మర బోయిన నవీన, జీడి అనిల్ కుమార్, మిట్ట కడుపులో విక్రమ్, గుండ్లఆంజనేయులు, రమాదేవి మంజులలు పాల్గొన్నారు

## డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం పై అవగాహన



హుజూర్ నగర్ ఫిబ్రవరి 6 నిజం చెపుతాం న్యూస్ ఫిబ్రవరి 28, జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో సైన్స్ వారోత్సవాలలో భాగంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డార్విన్ జీవపరిణామ సిద్ధాంత ఆవశ్యకతపై జన విజ్ఞాన వేదిక నాయకులు పివి దుర్గాప్రసాద్ వివరించారు. సంతానోత్పత్తి ఎలా జరిగింది ఏకకణ జీవి నుండి నేటి మానవుని వరకు జరిగిన జీవపరిణామ క్రమాన్ని వివరించారు మానవ ప్రగతికి సైన్సే కారణమన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానాన్ని పెంపొందించుకోవడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శని కళాశాల కరస్పాండెంట్ పస్యా శ్రీనివాస్ రెడ్డి జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, కళాశాల అధ్యాపకులు బాల సైదులు జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాయమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 6 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణం 14వ వార్డు తిలక్ నగర్ పరిధిలో గత కొన్ని రోజుల క్రితం దైవ సన్నిధికి చేరిన ఆసోదు బాయమ్మ వారి కుటుంబానికీ దిన కార్యక్రమానికి తిలక్నగర్ అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కోలపూడి యోహాన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం సహాయం. హుజూర్నగర్ పట్టణం 14వ వార్డు పరిధిలో కొన్ని రోజుల క్రితం చనిపోయిన ఆశోదు బాయమ్మ పేద కుటుంబం వారి కుటుంబానికి పెద్ద దిన కార్యక్రమానికి 50 కేజీల బియ్యం తిలక్నగర్ అంబేద్కర్ విగ్రహ దాత తుమ్మకుమ్మ బాలరాజు వారి కుటుంబం తరపున అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో సహాయం చేయడం జరిగింది అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు కోల్లపూడి యోహాన్. పెద్దలు మామిడి ఇమ్మానుయేలు. కుడితొట్టి ఇర్మియ. కోల్లపూడి ఏసురత్నం. కోల్లపూడి కళ్యాణ్. కోల్లపూడి దయాకర్. దగ్గుబాటి బాబురావు. మామిడి వసంత్ కుమార్. కోళ్లపూడి కాంతయ్య. మామిడి బెంజిమెన్. మామిడి అశోక్. సివినేని అబ్రహం. మామిడి ఇశ్రాయేలు. కోల్లపూడి డేవిడ్. సివినేని రాజా. ఆశోదు దేవదానం. ఆసోదు భాగ్యలక్ష్మి. పాల్గొన్నారు

## నిక్షయ్ శివిర్ కార్యక్రమం విజయవంతం

**- డియర్ వేణుగోపాల్ నాయక్**



హుజూర్ నగర్ ఫిబ్రవరి 6 నిజం చెపుతా న్యూస్ వంద రోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో భాగంగా లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన శిబిరాలు విజయవంతం అయినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ తెలియజేశారు. వేపల సింగారం గ్రామంలో నిర్వహించిన నీక్షయ్ శివర్ క్షయ నిర్ధారణ పరీక్షల శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఏడు ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో నిర్వహించిన క్యాంపుల్లో క్షయ వ్యాధి లక్షణాలు కలిగిన అనుమానితులకు మరియు వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు 346 మందికి కల్లెపరీక్షలునిర్వహించడమే కాక 70 మందికి సైట్ టీబీ టెస్టు, 107 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించినట్లు, క్షయ వ్యాధి కలిగి పేదలైనటువంటి వారికి త్వరగా కోలుకోవడానికి పోషకాహార నిమిత్తం ఇద్దరు లింగగిరి ఆరోగ్య కేంద్ర ఉద్యోగులు సి హెచ్ ఓపద్మ, హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణలు రోగి చికిత్స కాలం ముగిసే వరకు నెలకు 800 రూపాయల విలువగల నిక్షయ్ మిత్ర కిట్స్ ను అందించినట్లు తెలిపారు. ఒక క్షయ రోగి మందులు వాడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి నట్లయితే సంవత్సరానికి ఆ ప్రాంతంలో 12 నుంచి 15 మందికి వ్యాధిని వ్యాప్తి చేసే అవకాశం ఉన్నందున ప్రజలు సమీప అరోగ్య సిబ్బంది కి,ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పద్మ, పిహెచ ఎననూర్జహాన్, సూపర్ వైజర్ పద్మ,రమేష్, ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత,హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ యు. శ్రీనివాస్, సావిత్రి ,స్వరూప, విజయ్ కుమార్ వెంకన్న మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025

**- క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి**

**- స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఫిబ్రవరి 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ అయిన హేమచంద్రపురం నందు గల పెరేడ్ మైదానం మరియు క్రీడా మైదానం నందు జిల్లా పోలీసుల యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా పోలీస్ శాఖలోని విభాగాల వారీగా చేసిన అద్భుతమైన పెరేడ్ ను తిలకించారు.అనంతరం యానిమల్ స్పోర్ట్స్ మీట్ ఫ్లాగ్ ను ఎస్పీ ఆవిష్కరించారు.భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ ముఖ్య అతిథి అయిన ఎస్పీ ని స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించాలని విజ్ఞప్తి చేసిన తర్వాత ఎస్పీ జిల్లా యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించడం జరిగింది.అనంతరం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే పోలీస్ అధికారులు మరియు సిబ్బంది నిత్యం తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని అన్నారు.విధుల నిర్వహణలో భాగంగా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బందికి ఆటవిడుపు, మానసికొల్లాసం కొరకు ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడలలో ఆసక్తిగల పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.క్రికెట్,వాలీబాల్,చెస్,క్యారమ్స్,టగ్ ఆఫ్ వార్,కబడ్డీ,షటిల్ బాడ్మింటన్,అథ్లెటిక్స్,5 కిలోమీటర్ల పరుగు పందెం వంటి క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.గెలుపోటములు సహజమని క్రీడాకారులందరూ స్పోర్టింగ్ స్పిరిట్ తో ఆడాలని అన్నారు.పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ తమ శారీరక సామర్థ్యాన్ని పెంచుకోవడానికి మరియు మానసికోల్లాసానికి ఏర్పాటుచేసిన ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ స్పోర్ట్స్ మీట్ పెరెడ్ ఏర్పాట్లను అద్భుతంగా తయారుచేసిన అధికారులను అభినందించారు. అనంతరం ముందుగా హెూంగార్డ్స్ టీమ్ మరియు పాల్వంచ సబ్ డివిజన్ మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్ ను టాస్ వేసి ఎస్పీ ప్రారంభించారు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ టీం మరియు ఇల్లందు సబ్ డివిజన్ టీమ్ ల మధ్య ఉత్కంటభరీతంగా జరిగిన క్రికెట్ మ్యాచ్ ను తిలకించారు.



## ఇసుక ర్యాంప్‌లు నిలిపివెయ్యడం సరికాదు

**- అక్రమాలకు అండగా నిలిచిన మైనింగ్ టిజిఎండీసీ అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- ఆదివాసీ ప్రజలు ఎంతోకొంత ఉపాధి పొందుతున్నలిర్యాంప్ లు నిలిపివెయ్యడం వెనుక ఆంతర్యం ఏమిటి?**

**ఇర్ప రాజు,ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర నాయకులు**

చర్ల ఫిబ్రవరి 6 (నిజం న్యూస్)అధికారులతో కుమ్మక్కై రైజింగ్ కాంట్రాక్టర్లు అక్రమాలకు పాల్పడితే దానికి ప్రతిఫలంగా ఆదివాసీ ప్రజలు ఎంతోకొంత ఉపాధి పొందుతున్న ఇసుక ర్యాంప్ లు నిలిపివెయ్యడం ఏంటని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర నాయకులు ఇర్ప రాజు ప్రశ్నించారు.ఇందులో బాగంగా గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు..ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి గారు పునఃపరిశీలన చెయ్యాలని డిమాండ్ చేశారు. అధికారులు సక్రమంగా విధులు నిర్వహిస్తే అక్రమాలు ఎందుకు జరుగుతాయని ప్రశ్నించారు? ఇసుక ర్యాంప్ లకు మంత్రులు,ఎమ్మెల్యే లు ,ఎంపీలు అండగా ఉన్నారనే ప్రచారం వెనుక నిజానిజాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపిలు అండదండలతో రైజింగ్ కాంట్రాక్టర్ ముసుగులో ఉన్న బడాబాబులు, వారికి కొమ్ము కాసే అధికారులు తప్పు చేస్తే ఆదివాసీ ప్రజలు లబ్దిపొంతున్న ర్యాంపులను నిలిపి వెయ్యడం హాస్యాస్పదంగా ఉందన్నారు...... నిజంగా ముఖ్యమంత్రికి ఇసుక ర్యాంప్ లో జరిగే అక్రమాలు కట్టడిచెయ్యాలనే పట్టుదల ఉంటే ఇప్పటివరకు జరిగిన అవకతవకలను బహిరంగ పర్చాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలంలో గత రెండు మూడేళ్ళుగా ఆదివాసీ ఇసుక ర్యాంప్ ల ముసుగులో కొందరు బడాబాబులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని వారి సంగతి ఏంటని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి ఇంటిలిజెన్సీ దీనిపై మరోమారు విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఇసుక ర్యాంప్ ల్లో అక్రమాలు జరగడానికి ప్రధాన కారణం మైనింగ్,టిజీఎండిసీ అధికారుల లోపాయికారీ ఒప్పందమేనని అలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇదే విషయమై త్వరలో ముఖ్యమంత్రిని కలవనున్నట్లు తెలిపారు.



## అర్హులైన ప్రతి ఒక్క రైతుకు లబ్ధి చేకూరుతుంది

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఫిబ్రవరి 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి ఒక్క లబ్ధిదారుడికి న్యాయం జరుగుతుందని జనవరి 26వ తారీఖున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన రైతు భరోసా పథకం ద్వారా ఎకరం భూమి కలిగిన రైతుల బ్యాంకు ఖాతాలలో నగదును జమ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు. బయ్యారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల మోసపూరిత వాగ్దానాలు, మాయమాటలను నమ్మి తెలంగాణ రాష్ట్ర ప్రజలు గత ప్రభుత్వ పాలనలో ఎంత నష్టపోయారో అందరికీ తెలుసని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని దుమ్మెత్తి పోయడమే లక్ష్యంగా టిఆర్ఎస్ పార్టీ పెద్దలు పనిచేస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక సైనికుడు లాగా పనిచేసి ఆ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాలైన ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, రైతు ఆత్మీయ భరోసా పథకాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద ఒక ఎకరం కలిగిన రైతులకు ఐదో తారీఖు నాడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా రైతుల ఖాతాల్లోకి పంపించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె మదర్ సాహెబ్, నవాజ్ శ్రీను, కొండేరు సంపత్, అర్జున్, సీతయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## దేశంలోనే చారిత్రకాత్మక నిర్ణయం కులగణన స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్

**- ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు**

ఫిబ్రవరి 6 నిజం చెపుతాం న్యూస్ వైరా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు మాట్లాడుతూతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సామాజిక విద్య ఆర్థిక ఉపాధి రాజకీయ కులగణన దేశంలోనే ఒక చారిత్రాత్మక నిర్ణయం అని బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ జనాభా గణాంకాలపై కుల గణన చేయటం ఆనందదాయకమని సర్వే నివేదికను పూర్తి చట్టబద్ధత కల్పించాలని కమిషన్ ఇచ్చిన నివేదికను మంత్రిమండలి అమల్లోకి తెచ్చిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు బీసీ లందరికీ సమాజంలో సముచితమైన స్థానం కల్పించాలన్న ఆలోచన చేసిన ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో బీసీలు కుల గణన చేయాలని ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించలేదని రాహుల్ గాంధీ చూసిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి దేశానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు రానున్న స్థానిక ఎన్నికలలో బీసీలతో పాటు మైనార్టీ వర్గాలకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు



## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యుమటైల్స్ ఫౌండేషన్ టీం



తల్లాడ ఫిబ్రవరి 5 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా వి ఎం బంజర్ లో పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మరియు కాలేజీ ప్రిన్సిపాల్ మరియు హై స్కూల్ హెచ్ఎం మరియు అంగన్వాడీ టీచర్స్ ని మర్యాదపూర్వకంగా కలిసి నటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ కోఆర్డినేటర్ అండ్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తెల్లూరి చిన్న ఏసు మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తల్లాడ మండల వైస్ ప్రెసిడెంట్ గుడిపల్లి రమాదేవి మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కల్లూరు మండల వైస్ ప్రెసిడెంట్ భుక్యా జ్యోతి తదితరులు పాల్గొనడం జరిగినది అదేవిధంగా 2013 సుప్రీం కోర్ట్ ఆదేశాల మీద గవర్నమెంట్ ఆఫీసులలో ఆడపిల్లలు పనిచేసే ప్రదేశాలలో సెక్సువల్ ఎరాస్మెంట్ ఇంటర్నల్ కమిటీ వేయాలని అడగగా వెంటనే స్పందించి కమిటీ వేస్తామని చెప్పినటువంటి అధికారులకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్

## చిరంజీవి మృతి బాధాకరం

**- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్-**



కోదాడ రూరల్, ఫిబ్రవరి 06(నిజం చెపుతాం)కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన బలుగూరి చిరంజీవి మరణం బాధాకరమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ లు అన్నారు.చిరంజీవి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గురువారం తెలిపారు. బలుగూరిచిరంజీవి అంత్యక్రియలలో స్వేరో వ్యవస్థాపక అధ్యక్షులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని చిరంజీవి భౌతిక దేహం పై పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి సంతాపాన్ని తెలిపారు.అంత్యక్రియలలో ప్రత్యేకంగా పాల్గొని ఇద్దరు నాయకులు చిరంజీవి పడెను మోసి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు భార్య,సంధ్య,అన్నలు బల్గూరి కాశయ్య,మైసయ్య,దుర్గయ్య పిడమర్తి వెంకటేశ్వర్లు,మాతంగి ప్రభాకర్ రావు, అంకుల్ సార్, పిడమర్తి గాంధీ పిడమర్తి దశరథ, ఇమ్రాన్ ఖాన్, బండి మధు,ఎమ్మార్పీఎస్ లీడర్ ఏపూరి రాజు, రాము , రవి, పిడమర్తి వెంకట్రావు స్వేరోస్ రాష్ట్ర నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ పౌండేషన్ టీం

. తల్లాడ ఫిబ్రవరి 6 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం గవర్నమెంట్ కాలేజీ యందు శబ్ద కాలుష్యంపై డ్రగ్స్ పై హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారు ర్యాలీ నిర్వహించడం జరిగినది యొక్క ర్యాలీలో ముఖ్య అతిథులుగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తెల్లూరి చిన్న యేసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి కృష్ణవేణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు సుస్మిత రాష్ట్ర ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ శిరీష లిల్లమ్మ ఝాన్సీ జ్యోతి మరియు హై స్కూల్ ప్రిన్సిపాల్ నివేదత టీచర్స్ మరియు అంగన్వాడి సిడిపిఓ సూపర్వైజర్ టీచర్స్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొని ఈ యొక్క ర్యాలీ విజయవంతం చేయడం జరిగినది ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్, తెలంగాణ స్టేట్ అధ్యక్షులు

